సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం 26 మార్చి 2024 పేజీలు 10
అమరావతి
గుంటూరు, కృష్ణా




## మార్మోగిన మంగళాద్రి

### నేత్రపర్వం... దివ్య రథోత్సవం

■ పోటెత్తిన భక్తజనం ■ కిటకిటలాడిన మంగళగిరి వీధులు

■ జై నారసింహా.. జై జై నరసింహా నినాదాలు

వివరాలు 2లో

మూడు పార్టీల

## ముద్దు బిడ్డ ఎవరూ ?



- అవనిగడ్డ కూటమి ఎమ్మెల్యే సీటుపై వీడని ఉత్కంఠ
- ఉమ్మడి అభ్యర్థిపైనే చర్చ
- దివిసీమలో వేడెక్కుతున్న రాజకీయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పొత్తు నేపథ్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరూ అనేది చర్చనీయ అంశంగా మారింది. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు కూటమి ఏర్పడటంతో అవనిగడ్డ అసెంబ్లీ సీటుపై మూడు పార్టీలకు సంబంధించి అభ్యర్థిని నేటి వరకూ తేల్చలేదు. జనసేన, తెలుగుదేశం పార్టీలలో ఎవరికి అవకాశం దక్కుతుందని చర్చ సాగుతుంది. అయితే ఇప్పటికే అవనిగడ్డ ఎమ్మెల్యే సీటును జనసేన పార్టీకి ఇస్తున్నట్లుగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సాంకేతికలు ఇచ్చినప్పటికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాత్రం సీటు మాకే దక్కుతుంది అనే దీమాలో ఉన్నారు. ఏ పార్టీకి సీటు దక్కినా, వేరే పార్టీ ఏ మేరకు సహకరిస్తారో కూడా ప్రశ్నార్ధకంగా మారింది. జనసేన నుండి విక్కుర్తి శ్రీనివాస్, మాదివాడ వెంకట కృష్ణ, బండ్రెడ్డి రామకృష్ణ, చిలకలపూడి పాపారావు, బొబ్బా గోవర్ధన్ పేర్లు వినిపిస్తుండగా, తెలుగుదేశం పార్టీ నుండి ఆ పార్టీ నియోజకవర్గ మిగతా 2లో

## అంతా కల్తీమయం



- ప్రజారోగ్యానికి చేటు
- అడ్డూ అదుపు లేకుండా వక్రమార్గాలు
- పట్టించుకోని అధికారులు
- కేసులు నమోదు చేస్తున్న జంకని వ్యాపారులు
- పురుగు మందుల వినియోగం
- ఆహార పదార్థాల్లో మితిమించి పురుగుమందుల అవశేషాలు

అడ్డూ అదుపు లేకుండా ఆహార పదార్థాలను వ్యాపారులు కల్తీ చేస్తున్నారు. తినే పండ్లు, మంచి నూనె సైతం కల్తీ అవుతుండటం తో ఏం కొనుగోలు చేయాలో వినియోగదారులకు అర్థంకాని పరిస్థితి ఎదురవుతోంది. బియ్యం వండి తిందామంటే వరి పైర్లకు మోతాదు మించి ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తున్నారు. దిగుబడి పెంచుకునేందుకు వీటిని వినియోగిస్తుండటంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. బియ్యం, పప్పులు, నూనెలు ఇతర అనేక రకాల తిను బండారాలు కూడా కల్తీ అవుతున్నాయి. కల్తీని అరికట్టాల్సిన ఆ శాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు..

వివరాలు 2లో...

## సి - విజిల్

### బాధ్యతాయుతమైన పాత్ర

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు
జిల్లా ఎన్నికల అధికారి,
జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సి - విజిల్ చురుకైన బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మిగతా 3లో...

(మొదటిపేజీ తరువాయి)

## మూడు పార్టీల ముద్దు బిడ్డ ఎవరూ ?

ఇన్‌చార్జ్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ల పేర్లు విని పిస్తున్నాయి. ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నప్పటికి మొత్తంగా ఏ పార్టీకి సంబంధించిన ఏ అభ్యర్ధిని ఎంపిక చేస్తారు అని కార్యకర్తలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. అధికార పార్టీకి సంబంధించి సిట్టింగ్ ఎమ్మెల్యే శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేయడంతో ఇప్పటికే ప్రచారంలో మునిగిపోయారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా అధికార పార్టీకి సంబంధించి మాజీ మంత్రి సిం హాద్రి సత్యనారాయణ తనయుడు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ పేరును అధిష్ఠానం ఖరారు చేయడంతో చంద్రశేఖర్ కూడా ప్రచారాన్ని సాగిస్తున్నారు. కూటమి అభ్యర్ధులకు సంబంధించి అవనిగడ్డ అసెంబ్లీకి గానీ, మచిలీపట్నం పార్లమెంట్‌కి గానీ ఎవరు అనేది తెలవకపోవడంతో సోషల్ మీడియాతో పాటు ప్రచార మాధ్యమాల్లో సైతం రోజుకు ఒకరి పేరు తెర పైకి వస్తుంది. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటి నుండి న్యాయవాది, ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న రాయపూడి వేణుగోపాలరావు ఎన్నో సమస్యలపై పోరాటం చేసి జనసేన పార్టీని గ్రామాల్లో సైతం అభివృద్ధి చేశారు. ఇదే తరుణంలో రెండు సంవత్స రాల క్రితం అవనిగడ్డ విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న గుడివాక శేషుబాబు తన ఉద్యోగాన్ని సైతం రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన తీర్ధం తీసుకుని మండల పార్టీ అధ్యక్షులుగా పలు పోరాటాలు చేశారు. సీనియర్ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు సైతం పవన్ కళ్యాణ్ ఆశయాలు మెచ్చి ఆ పార్టీ తీర్ధం తీసుకుని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో గత 6 నెలలుగా జనసేన పార్టీకి ఆకర్షితులై భారీగా చేరుతున్నారు. 2019 ఎన్నికల్లో అవనిగడ్డ అసెంబ్లీకి వైయస్‌ఆర్, తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, ఇండిపెండెంట్ సైతం పోటీలో ఉండగా ప్రధానంగా జరిగిన త్రిముఖ పోటీలో ముత్తంశెట్టి వెంకట కృష్ణారావు జనసేన గుర్తుపై పోటీ చేసి 28 వేల పై చిలుకు ఓట్లను సాధించగలిగారు. అప్పటి నుండి జనసేన వైపు పెద్ద ఎత్తునే ప్రజల్లో మార్పు వచ్చి ఆ పార్టీకి పట్టం కట్టే దిశగా జనసేన నేతలు పనులు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడిని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో పరామర్శించి పార్టీకి మద్దతు తెలపడంతో అప్పటి నుండి కూడా అవనిగడ్డ జనసేనకి అడ్డా అంటూ జనసైనికులు పలు సమస్యలపై పోరాటాలు చేస్తూ పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ తరుణంలో కూటమి పేరుతో జనసేనకి అవనిగడ్డ సీటును కేటాయించినప్పటికి టీడీపీ ద్వితియ శ్రేణి నాయకులు అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీకి సీటు ఇస్తేనే గెలుస్తుంది లేకపోతే కష్టం అంటూ గుసగుసలాడుతున్న తరుణంలో రాయపూడి వేణుగోపాలరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని జనసేన పార్టీ మండల అధ్యక్షులతో జనసేన, టీడీపీ, బిజెపి నేతలు ప్రతి ఒక్కరూ పొత్తు ధర్మం పాటించి మన పార్టీల అధ్యక్షులు ఎవరికి కేటాయిస్తే వారి విజయం కోసం పనిచేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ తరుణంలో త్వరగా మూడు పార్టీల ముద్దుబిడ్డ ఎవరు అనే దానికి టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షులు తెర దించాల్సిన అవసరం ఎంతైన ఉంది. మరో 30 రోజుల్లో నామినేషన్లు ఘట్టం కూడా పూర్తి కానుండటంతో అభ్యర్థి ఎవరైనా నియోజకవర్గంలోని 94 పంచాయితీలలో ప్రచారం చేయవలసిన అవసరాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్ధిని సూచించి తెరదించాలని నియోజకవర్గ ఓటర్లు కోరుతున్నారు.

**దివిసీమలో ఎండలతో పాటు రాజకీయ వేడి**

దివిసీమలో ఒక పక్క ఎండలు మరో పక్క రాజకీయ వేడితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాష్ట్రంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఇరువురు ఈ నెల 27 వ తేది నుండి రాయలసీమలోని వారి వారి సొంత నియోజకవర్గాల నుండి ప్రచారం ప్రారంభించనున్నారు. మేము అంతా సిద్ధం పేరుతో ఉత్తరాంధ్ర వరకు జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర, నియోజకవర్గాల వారిగా చంద్రబాబు ప్రచారం, రోజుకి 3 నుండి 4 నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ తరుణంలో అవనిగడ్డ అధికార పార్టీకి చెందిన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబును అధికారికంగా ప్రకటించడంతో గత 10 రోజుల నుండి ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సిద్ధం అవుతున్న ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపికను దాదాపు పూర్తి చేయగా జనసేన, టీడీపీ, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడటంతో కూటమికి చెందిన అభ్యర్ధిని మాత్రం నియోజకవర్గంలో ప్రకటించలేదు. నేడో రేపో అభ్యర్థిని ప్రకటించనునట్లు సమాచారంతో ఆ పార్టీ నేతలు కూడా ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. దీంతో దివిసీమలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరుగుతుండటంతో ఎన్నికల వేడి కూడా తోడైంది.

# మార్మోగిన మంగళాద్రి




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మంగళాద్రిలో సోమ వారం సాయంకాలం శ్రీలక్ష్మీనృసింహస్వామివారి దివ్యరథోత్సవం అత్యంత వైభవపేతంగా, కన్నులపండువగా జరిగింది. దివ్యమంగళ స్వరూపులైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మంగళాద్రి భక్తులతో పోటెత్తింది.నగర వీధులన్నీ భక్త జనంతో కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకున్న స్వామి వారు సోమవారం ఉదయం బంగారు గరుడోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన అనంతరం 3 గంటలకు ఉభయదేవేరులతో స్వామి వారు దివ్యరథాన్ని అధిరో హించారు. అలంకరణ, పూజల అనంతరం 4 గంటలకు స్వామి దివ్య రథం భక్తుల గోవింద నామస్మరణ మధ్య బయలుదేరగా జైనారసింహా.. జైజై నారసిం హా నినాదాలతో మంగళాద్రి భక్తిపారవశ్యంలో ఓలలాడింది. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, వైఎస్సార్సీపీ నాయకులు ము రుగుడు సత్యం, గంజి చిరంజీవి,తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు.గాలిగోపురం వద్ద నుంచి బయల్దేరిన రథోత్సవం మెయిన్ బజార్‌లోని మిద్దె సెంటర్ ఆంజనేయస్వామి ఆలయం వరకు చేరుకుని అక్కడ పూజల అనంతరం తిరిగి అదే మెయిన్‌బజార్‌లో గాలిగోపురం వద్దకు చేరుకుంది.భక్తులు భారీగా తరలి రావడంతో పలురోడ్లు కిటకిటలాడాయి.

ఉత్సవ కైంకర్యపరులుగా మాధభూషి వేదాంతచార్యులు వ్యవహరించగా ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షిం చారు. నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ రవికాంత్ అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తిరునాళ్లకు వచ్చిన భక్తులకు తాగునీటి ప్యాకెట్లు, అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

# అంతా కల్తీమయం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కూరగాయాల్లో సైతం క్రిమిసంహారక అవశేషాలు ఉంటున్నాయి. దీంతో శరీరానికి పోష క పదార్థాలు అటుంచితే పురుగుమందుల భోజనం అవుతోంది. చివరికి ఆకుకూర లకు సైతం క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తున్నారు. ఆకుకూరలను వేడి నీళ్లతో కడిగిన క్రిమిసంహారక మందుల వాసన పోవడం లేదు. హోటళ్లు, తోపుడు బండ్లు నడిపేవారు రోజుల తరబడి అదే నూనెను వినియోగిస్తున్నారు. దీంతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవానికి నూనెను ఒకసారి వేడిచేశాక, మళ్లీ వినియోగించరు. హోటళ్లల్లో వంట గదులు పరిశుభ్రంగా ఉండటం లేదు. తనిఖీలు చేసే వారే కరువవ్వడంతో హోటళ్ల వంట గదుల్లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నాయి. తాజా పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది. పండ్లలో అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉండడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కాగా, కొంత మంది వ్యాపారులు పండ్లు తొందరగా మగ్గేందుకు ఇథపాన్ పౌడర్‌ను ప్రభుత్వ నిబంధనలకు మించి వినియోగిస్తున్నారు. అరటి పండ్లు, మామిడి పండ్లు పచ్చి మగ్గాలంటే తడిపిన ఇథపాన్ పౌడర్ ప్యాకెట్లను నిబంధనల ప్రకారం చిన్న చిన్న బాక్సుల్లో ఉంచాలి. కానీ ట్రేలల్లో పండ్లను వేసి నేరుగా పండ్లను తాకేలా ఉంచడం వల్ల అవి ఎక్కువగా ఇథపాన్ గ్యాస్‌తో చర్య జరిపి విషతుల్యం అవుతున్నాయి.

**- బియ్యంలోనూ..** కొంత మంది మిల్లర్లు బియ్యాన్ని కూడా కల్తి చేస్తున్నారు. జిల్లాలోని పలు రేషన్ దుకాణాల వద్ద బియ్యాన్ని కేజీ రూ.8 నుంచి రూ.10 వరకు కొనుగోలు చేసి వాటిని మిల్లుల్లో రీసైక్లింగ్ చేస్తున్నా రు. క్వింటా సాంబ మసూరిలో 10కిలోల దాకా రేషన్ బియ్యం కలి పి వ్యాపారులు లాభం పొందుతున్నారు. వినియోగదారులు మోసపోతున్నారు. అంతేగాక బియ్యం నిల్వ చేసేందుకు అధిక మొత్తంలో రసాయనాలు వినియోగిస్తున్నారు. ఈ తంతుఉన్నతాధికారులకు తెలిసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

**- కారం కల్తీ..** వంటలో వినియోగించే కారం కూడా కల్తీ అవుతోంది. కారంలో రంపపు పొట్టును వినియోగిస్తున్నారు. రంపపు పొట్టుకు రసాయనాలు కలిపి కారం తయారుచేసి కొందరు వ్యాపారులు దుకాణాలకు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. తెలంగాణ జిల్లాలు ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి నుంచి కల్తీ కారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు జోరుగా దిగుమతి అవుతోంది. 50కిలోల బస్తాలను జిల్లా కేంద్రంలోని కొన్ని హోల్‌సేల్ దుకాణాలు దిగుమతి చేసుకుంటున్నాయి. వారు 250గ్రాములు, 500గ్రాములు, కిలో ప్యాకింగ్ చేసి దుకాణాలకు విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో కారం ధర రూ.180ఉంటే, కల్తీ కారం కేవలం రూ.100కే దొరుకుతోంది. దీంతో హోటళ్ల నిర్వాహకులు ఈ కారం కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారు.

**- విడి నూనెలో సైతం..** బ్రాండెడ్ ఆయిల్ కంపెనీల పేరుకు కొద్దిగా దగ్గరగా ఉండేలా పేరుపెట్టి కల్తీ నూనెను వ్యాపారులు ప్రజలకు అంటగడుతున్నారు. కొంతమంది వ్యాపారులు విడి నూనెను కల్తీ చేసి విక్రయిస్తున్నారు. వేరుశనగ నూనెను కొనుగోలుకు గుంటూరు పట్టణంలో ఉన్న మార్కెట్‌కు అధికంగా వస్తుంటారు. వేరుశనగ నూనెను కల్తీ చేసి వ్యాపారులు విక్రయిస్తున్నారు.

**- రెండోరకం వస్తువుల జోరుగా విక్రయాలు..** గుంటూరు జిల్లా నిత్యావసర సరుకులు ఎక్కువగా విక్రయించి ప్రాంతాల్లోపాత కొంతమంది దుకాణదారులు ప్రతీది రెండోరకం వస్తువులను విక్రయిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వస్తున్నాయి. కంది, శనగపప్పు, పెసరపప్పు, పంచదార, మినపప్పు తదితర నాసిరకం ఉన్న వాటిని విక్రయిస్తున్నారు. నాణ్యమైన పప్పు ధరకు తక్కువకు రెండోరకం వస్తువులు పప్పును విక్రయిస్తున్నారు. ప్రతీ పప్పు కు కిలో రూ.20 నుంచి రూ.30దాకా తేడా ఉంటోంది. తక్కువ ధర అనిచెబుతూ, వినియోగదారులకు వాటినిఅంటగడు తున్నారు..

**- తాగే పాలు కూడా...** జిల్లాలను కొన్ని ప్రాంతాల్లో ఇతర జిల్లాల ప్రైవేట్ డెయిరీల నుంచి పాలు సరఫరా అవుతున్నాయి. ఈ పాలు కూడా కల్తీ అవుతున్నాయి పాలల్లో కూడా కొన్ని రసాయనాలు కలిపి చి క్కగా ఉండేలా చేస్తున్నారు. కొన్ని డెయిరీలు బుధవారం పాలు త యారు చేస్తే గురువారం తేదీ వేసి విక్రయిస్తున్నాయి. ఒకరోజు క్రితం తయారు చేసిన పాల తేదీని చూసి పాలుకొంటే మోసపోవాల్సిందే. పాలల్లో ఫ్యాట్ శాతం తక్కువగా ఉంచి విక్రయిస్తున్నారు.

**- కేసులు నమోదు ఏదీ?..** అధికారులు హోటళ్లల్లో తనిఖీ చేసి ఆహార పదార్థాల శ్యాంపిళ్లను సేకరించిన దాఖలాలు కనిపించడం లేదు కొన్నింటిని పరీక్ష నిమిత్తం హైదరాబాద్‌కు పంపుతున్నారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ప్రకారం వ్యాపారులపై చర్యలు తీసుకుంటారు. 2018 నుంచి ఇప్పటి వరకు అధికారులు నమోదు చేసిన చాలా తక్కువ. వాటిలో అనేకం కల్తీ పదార్థాలు విక్రయించిన కేసులు ఉన్నాయి. కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తుంది. ఈ కేసులను జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలాలు చేస్తారు. నాణ్యతా ప్రమాణాలు తక్కువగా ఉండడం వల్ల అదనపు కలెక్టర్ దగ్గర మరికొన్ని కేసులు విచారణలో ఉన్నట్లు చెబుతున్నారు.. గుంటూరు, తెనాలి నవరాల్లో కొన్ని కిరాణ షాపుల్లో కల్తీ సగ్గు బియ్యం విక్రయం జరుగుతున్నట్టు తెలిసింది. వాటిని గురించి పట్టించుకున్న వారు లేరు.. అదేవిధంగా కల్తీ టీపొడి విక్రయాలు కూడా జరుగుతున్నాయి. దీనికి తెనాలి ప్రధాన కేంద్రంగా ఉన్నట్టు చెబుతున్నారు. జిల్లాలో అనేక హోటళ్లలో చికెన్ బిర్యాని, చికెన్ టిక్కా, చికెన్‌పై నాణ్యతా ప్రమాణాల మేరకు లేవనే విమర్శలు ఇలాంటి హోటల్స్ పై అధికారుల తనిఖీలు. చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వ్యాపారులు నాణ్యతాప్రమాణాలు. పాటించకపోతే ఫుడ్ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవచ్చు. కానీ జిల్లాలో ఇలాంటి జరగటం లేదు. చర్యలు లేవు.

**- నిబంధనల ప్రకారం..** ప్రతీ వ్యాపారి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఆహార పదార్ధాలను విక్రయించాలి. లేదంటే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారిపై ఉంది. ఇలాంటి అనైతిక వ్యాపారం చేస్తున్న అనేకమంది వ్యాపారులు లైసెన్సులు కూడా తీసుకోవడం లేదు. లైసెన్సు తీసుకోని వ్యాపారులకు జరిమానా విధించి అవకాశం కూడా ఉంది. కానీ ఇవేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు.

# పేరూరుపాడులో టీడీపీలోకి భారీ చేరికలు

## అన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుచరులతో టీడీపీలో చేరిక

## కష్టపడి పని చేస్తానన్న అన్నపరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్:** పేరూరుపాడు గ్రామం లో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయిన వారిలో దాదాపు 50 కుటుంబాలు, జిల్లా టీడీపీ అధ్యక్షులు వినుకొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మల్లికార్జున్ ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. వారికి జి.వి.ఆంజనేయులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది, పార్టీలో జాయిన్ అయిన వారిలో అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అన్నపురెడ్డి వెంకటరెడ్డి, అన్నపురెడ్డి రాఘవరెడ్డి, అన్నపురెడ్డి, నారాయణరెడ్డి, దూపాటి లక్ష్మయ్య, ధూపాటి ఆరోని, ధూపాటి చిన్న లక్ష్మయ్య, ధూపాటి యావాసు, ధూపాటి ఏసుదాసు,నన్నెపోగు చిన్నమన్నె బాబు, నన్నే పోగు చిన్న వీరయ్య, నన్నే పోగు బాలకోటి,ధూపాటి సామేలు, ధూపాటి రాగమ్మ, ధూపాటి విశ్రాంతమ్మ, పిట్టల బాబు,పిట్టల రాణి లు ఉండగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని జీవి తలపగా కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు నలుగురు థియరీలో పనిచేస్తానని అనపరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు నలబోలు విష్ణు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవింద నాయక్, బత్తుల గోవిందరాజులు, విజయ్ బాబు, ఎలిసెట్టి నరసింహారావు, బొడ్డపాటి మల్లికార్జున, కాసర్గడ్డ గోవిందరాజులు,గుర్రం నరసింహారావు, గంగినేని రమణయ్య మేకల ఎల్లమంద, తదితరులు పాల్గొన్నారు.

## సి - విజిల్ బాధ్యతాయుతమైన పాత్ర

(మొదటిపేజీ తరువాయి)



ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నివేదించడానికి పౌరుల కోసం భారత ఎన్నికల సంఘం 'సి-విజిల్' ఆన్లైన్ అప్లికేషన్ ప్రారంభించిందని అన్నారు. 'సి- విజిల్' అనేది యూజర్ ఫ్రెండ్లీ యాప్, పౌరులు గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన సంఘటనలపై సి-విజిల్ ద్వారా రిపోర్ట్ చేయవచ్చని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు సి-విజిల్ ద్వారా రిపోర్ట్ చేయబడిన తరువాత వీటిని విచారణ కోసం క్షేత్రస్థాయిలో ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి లకు పంపబడుతుందని, సివిజిల్లో నమోదైన ఫిర్యాదు 100 నిమిషాల్లో పరిష్కరింపబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంసీసి ఉల్లంఘన కేసులను రిపోర్ట్ చేయడానికి పౌరులు సి-విజిల్ని ఉపయోగించవచ్చని తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు సి- విజిల్ ద్వారా 144 ఫిర్యాదులు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన వాటిలో ఎక్కువగా పార్టీ నాయకుల ఫోటోలు, పేర్లతో ఉన్న బ్యానర్లు మూసి ఉంచాలని, ఫౌండేషన్ స్టోన్ ల మీద రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు మూసి ఉంచాలని, గ్రామ పంచాయతీలలో పార్టీల రంగులు కలిగి ఉన్న సిమెంట్ బెంచ్ లపై రంగులు తొలగించాలని, తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు పార్టీ రంగులు కలిగి ఉన్నట్లు రెండు మూడు ఫిర్యాదులు వచ్చాయని, ప్రజా పంపిణీ వ్యవస్థలోని ఎండియు వాహనాలపై రాజకీయ నాయకుల ఫోటోలు మూసివేయాలని ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇవి కాక ప్రభుత్వ వెబ్సైట్లో, ప్రభుత్వ యాప్ లలో సీఎం, మంత్రుల ఫోటోలు కనబడుతున్నాయంటూ 38 ఫిర్యాదులు రాగా, అవి రాష్ట్రస్థాయిలో పరిష్కరించ కలిగేవి, కనుక వాటిని పై స్థాయికి ఫార్వర్డ్ చేసి ముగించినట్లు తెలిపారు.

## అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం చమనగిరిపేట గాంధీ బొమ్మ శివాలయం ప్రాంగణంలోని అయ్యప్ప దేవాలయంలో ఉత్తర దిశలో ఉత్తర ఫల్గుని నక్షత్రం సందర్భంగా కేరళ ఉత్సవ సంప్రదాయాన్ని అనుసరించి అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవ్తేతంగా నిర్వహించారు.

## వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలో శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి వచ్చిన నేతలకు టీడీపీలో మొండి చెయ్యి

తుళ్లూరు మేజర్ న్యూస్ రాజకీయ పరిణామాలు రాష్ట్రంలో రోజురోజుకు వేడెక్కుతున్నాయి ఎమ్మెల్యే ఎంపీ సీట్లు పంపిణీ విషయంలో తెలుగుదేశం పార్టీ నేతలు మల్ల గుల్లాలు పడుతున్నారు అధికార పార్టీ వైసిపిని కాదని తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డిని సైతం తీవ్రస్థాయిలో విమర్శించిన వైసీపీ నేతలకు టీడీపీలో నేడు సరైనటువంటి గౌరవం దక్కలేదని చెప్పాలి తొలుత పార్టీ వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో గత నాలుగున్నర సంవత్సరాల నుండి విమర్శలు గుప్పిస్తున్నారు అదేవిధంగా ఏడాది క్రితం రాజధాని ప్రాంతమైన అమరావతి లోని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అదే బాటలో నడిచారు వీరితోపాటు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఒక్క కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి తప్ప మిగతా ముగ్గురు కు తెలుగుదేశం పార్టీ సీట్లు కేటాయించలేకపోయింది ఆది నుండి పోరాటం చేస్తున్న రఘురామకృష్ణం రాజు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఏదో ఒక పార్టీ నుండి తప్పకుండా పోటీ చేస్తానని బహిరంగ సభలో చెప్పారు కానీ నేటి వరకు ఆయనకు మూడు పార్టీలు కూడా సీటును కేటాయించలేదు అదేవిధంగా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వైసిపి పార్టీని వీడిననాటినుండి నేటి వరకు వైసిపి పార్టీ అధినాయకత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూనే ఉన్నారు చంద్రబాబు అరెస్టు చేసిన సమయంలో హైదరాబాదులో కూడా ఆమె నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా లోకేష్ యువగలం పాదయాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. వైసిపి పార్టీ దళితుల పట్ల రైతుల పట్ల వ్యవహరించిన తీరు పై అధినాయకుడు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఆ కోణంలో ఆమె తొలత తిరువూరు శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని అందరూ ఊహించారు కానీ టీడీపీ అధినాయకత్వం బాపట్ల ఎంపీగా ఉండవల్లి శ్రీదేవిని ఎంపిక చేస్తారని ఊహాగానాలు షికారులు చేశాయి కానీ నూతనంగా టి కృష్ణ ప్రసాద్ అనే ఐఏఎస్ అధికారిని అధినాయకత్వం సూచిస్తుందని సమాచారం దీంతో పార్టీ కష్టపడిన వారికి కాకుండా కొత్తగా వచ్చిన వారికి టిక్కెట్లు కేటాయిస్తున్న అంశంపై పార్టీ శ్రేణుల్లో కొంత నిరాశ వ్యక్తమవుతుందని క్షేత్రస్థాయి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిన్నటి వరకు వేరే పార్టీలో సీట్లు ఆశించి ఇప్పుడు తెలుగుదేశం పార్టీలు సీట్లు ఇవ్వడంపై స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం ప్రధానంగా అధినాయకత్వం పార్టీకి కష్టపడిన వారికి కాకుండా ఎన్నికల్లో నెగ్గాలంటే డబ్బు ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎక్కువగా ఎన్నికల్లో ఖర్చు పెట్టే వారిని అభ్యర్థులను ఎన్నుకోవడంపై దృష్టి సారించింది అని అపవాదు కూడా లేకపోలేదు అయినా ముగ్గురు నేతలు పార్టీకి కట్టుబడి ఉంటామని చెప్పటం విశేషం అధినాయకత్వం మాత్రం జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ కలిసి పోటీ చేయడంతో కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయామని తప్పకుండా వారికి న్యాయం చేస్తామని స్వయంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టీడీపీ వర్క్ షాప్ లో బహిరంగనే వెల్లడించారు ఏది ఏమైనా అధినాయకత్వం స్థానిక నేతలతో పాటు పార్టీకి కష్టపడిన వారికి పార్టీ నమ్ముకుని ఉన్నవారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.



## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి బ్రహ్మోత్సవాల్లో టీడీపీ అభ్యర్థి నసీర్!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు సుద్ధపల్లి డొంక తిరుపతమ్మ బజారులో జరిగిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల 26వ కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నం వండించి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నసీర్ అనంతరం అర్చకులు ఆశీర్వదించి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మహేష్, పున్నారావు, తలారి రాము, దానబోయిన కోటేశ్వరరావు, కృష్ణ, ఎల్లావుల అశోక్, ఐల శ్రీనివాసరావు, గొల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు పట్టణంలోని 8వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు టీడీపీలో చేరిక



**మున్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలోని ఎనిమిదో అడ్డుకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో చేరారు. వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్.దార్ల ప్రభాకర్ రావు, దార్ల అనిల్ కుమార్, దార్ల కుమార్, దార్ల సభాపతి, దార్ల నరసింహారావు లు పార్టీలోకి చేరడం జరిగింది. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో తెలుగుదేశం -జనసేన-బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే రావి పర్యటన



**పొన్నూరు మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పొన్నూరు పట్టణంలో సోమవారం పర్యటించారు. ఆయనతో 2019లో పనిచేసిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో కొత్త వ్యక్తి అయిన కిలారి వెంకట రోశయ్యను వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా అధిష్టానం పంపటం అతనికి మద్దతుగా అందరూ కలిసి గెలిపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కానీ గెలిచిన తర్వాత కిలారి వెంకట రోశయ్య వైఎస్ఆర్సిపి కార్యకర్త లను వేధించటం తో పాటు కేసులు పెట్టించడం జరిగిందని, అంతటితో ఆగకుండా పార్టీ కోసం సర్వస్వం కోల్పోయి పనిచేసిన తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి కట్టుబడి పని చేసిన వారిపై ఈ విధంగా కక్ష సాధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు తిరిగి మరో అభ్యర్థిని వైఎస్ఆర్సిపి పార్టీ ఇక్కడ నియమించడంతో కార్యకర్తలు నాయకులు డీలపడ్డారని పార్టీ కోసం పనిచేసిన వారికోసం ఏ విధంగా పని చేస్తామంటూ నిలదీస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు ఆయన ధైర్యం చెప్పారు.త్వరలోనే ఓ మంచి నిర్ణయాన్ని తీసుకొని ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాత్రికేయులు విశ్వేశ్వరరావుకు ఎమ్మెల్యే పరామర్శ



**నందిగామ, మార్చ్ 25, మేజర్ న్యూస్:** ప్రముఖ అభ్యుదయ న్యాయవాది, సీనియర్ జర్నలిస్ట్ అయినటువంటి తుళ్లూరు విశ్వేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరావుకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న వైసిపి నాయకులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబం ఆత్మహత్య సంఘటనపై ప్రత్యేక విచారణ చేపట్టాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటనపై అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ వీవర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సభ్యులు ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడవల మోహన్ త్రినాథ్ ప్రత్యేక విచారణ చేపట్టాలి అని అన్నారు. మృతులు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి అన్నారు. అధికారుల ధన దాహానికి చేనేత కుటుంబం బలి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన సుబ్బారావు పెద్ద కుమార్తెకు ఉద్యోగం కల్పించాలని, తిరిగి పొలము వారికి చెందాలని మృతుల కుటుంబాలకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా మోహన్ త్రినాధ్ హెచ్చరించారు.

## బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధి లోని దక్షిణచిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు శోభాకృత నామ సంవత్సరం ఉత్తరాయనం, శిశిర ఋతువు, పాల్గునమాసం, శుక్లపక్షం, దశమి తిధి, పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.

## మైనార్టీ నాయకులు సయ్యద్ కరిముల్లా ఇఫ్తార్ విందు



**నందిగామ, మార్చి 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని జామ (పెద్ద) మసీదులో రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరీముల్లా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేదోడు వాదోడులుగా ఉండాలన్నారు. సోమవారం సాయంత్రం మగ్రిబ్ నవాజ్ అనంతరం భారీ లంగర్ ఏర్పాటుచేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కరిముల్లా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు తమ సహకారాన్ని అందించాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల అధికారులకు తమ సహకారాన్ని అందించవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో కోరారు. సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, పార్టీల ప్రతినిధులు బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్, ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం అనుమతుల కోసం లిసువిధలి ఆన్లైన్ పోర్టల్ ద్వారా లేదా ఆఫ్ లైన్ పద్ధతిలో ఎన్నికల అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వారి నుండి ఈ క్రింది పేర్కొన్న అంశాలలో అనుమతులు పొందవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ జిల్లా స్థాయి ఆఫీస్ బేరర్ కోసం హెలికాప్టర్, హెలిప్యాడ్ కోసం, వీడియో వ్యాన్ (డిఈఓ స్థాయి) అనుమతి కోసం, ఎయిర్ బెలూన్ ల కోసం, వాహన అనుమతి కోసం (ఇంట్రా డిస్ట్రిక్ట్), దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. సంబంధిత పార్లమెంటు లేదా శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుండి క్రింద తెలిపిన అనుమతులు పొందవచ్చన్నారు. లౌడ్ స్పీకర్లతో రాజకీయ ప్రచార సమావేశాలు ఏర్పాటు చేయుటకు, తాత్కాలికంగా రాజకీయ పార్టీల కార్యాలయాలు ప్రారంభించేందుకు, వాహనాల అనుమతులు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, వీధి మూలల్లో సమావేశాలు, లౌడ్ స్పీకర్లు లేకుండా సమావేశాలు, ఇంటింటి ప్రచారము, పోటీ చేస్తున్న అభ్యర్థిగాని అతని ఎన్నికల ఏజెంట్ గాని పార్లమెంటు/ శాసనసభ మొత్తం పరిధిలో వాహనాల అనుమతులు, పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వాహన అనుమతుల కోసం లోడ్ స్పీకర్ల అనుమతి, వాహనంతో పాటు లౌడ్ స్పీకర్లు, కరపత్రాల పంపిణీ, బ్యానర్లు జెండాల ప్రదర్శన, ర్యాలీ, గోడపత్రాలు, హోర్డింగులు, యూనిపోల్ ప్రదర్శనలు, పార్టీ లేదా పార్టీ కార్యకర్తకు శాసనసభ సెగ్మెంట్కు ఒక వాహనం చొప్పున అనుమతులు పొందడం కోసం దరఖాస్తులను సంబంధిత పార్లమెంటు లేదా శాసనసభ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల నుండి దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందవచ్చన్నారు. ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 126, 126 ఏ, 135సి ప్రకారం వచ్చే మే నెల 13వ తేదీన సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయం నుండి 48 గంటల ముందు నుండి ఎటువంటి ఎన్నికల ప్రచారం గాని కార్యక్రమాలు గాని లేకుండా నిశ్శబ్ద కాలాన్ని పాటించాల్సి ఉంటుందన్నారు. ఆ సమయంలో ప్రజలు గాని జర్నలిస్టులు గానీ రాజకీయ నాయకులతో సహా ఎవ్వరు కూడా రాజకీయ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదన్నారు. పోలింగ్ జరిగే రోజున పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి తన సొంతానికి వాడుకునేందుకు ఒక వాహనము, తన ఎన్నికల ఏజెంట్ కు ఇంకొక వాహనము, తన ఎన్నికల ఏజెంట్ కు గాని కార్యకర్తకు గానీ పార్టీ కార్యకర్తకు గానీ ఒక్కో శాసనసభ నియోజకవర్గం సెగ్మెంట్లో ఒక్కో వాహనం వినియోగించుకునేందుకు అనుమతి పొందవచ్చన్నారు. రాష్ట్ర శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ రోజున పోటీ చేస్తున్న అభ్యర్థికి సొంతానికి వాడుకునేందుకు ఒక వాహనానికి, తన ఎన్నికల ఏజెంటు వినియోగించడానిక ఒక వాహనానికి, తన రాజకీయ పార్టీ కార్యకర్తల కోసం ఒక వాహనం వినియోగించుకోవడానికి అనుమతి ఉంటుందన్నారు. ఈ వాహనాలలో కారును గాని, టాక్సీలు గాని, ఆటో రిక్షాలు గాని, రిక్షాలు గాని, ద్విచక్ర వాహనాలు కానీ అనుమతించడం జరుగుతుందని, వీటిలో డ్రైవర్తో కలుపుకొని 5 మందికి మించకుండా తిరగడానికి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి లేదా రిటర్నింగ్ అధికారి నుండి అనుమతులు పొందవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం వారు వినియోగించే వాహనాల వివరాలను అందజేయవలసి ఉంటుందన్నారు. వారికి జారీ చేసిన అనుమతుల పత్రాలను వాహనాల అద్దాలపై కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు.



## దుమ్ము తరలింపు

**అవనిగడ్డ మేజర్ న్యూస్:** రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుమ్మును బ్లేడు ట్రాక్టర్ ద్వారా తొలగించి దుమ్మును పంచాయితీ ట్రాక్టర్ ద్వారా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు పంచాయితీ పరిధిలో రెండవ రోజు అయిన సోమవారం పంచాయితీ సిబ్బంది ఆద్వర్యంలో బ్లేడు ట్రాక్టర్‌ల ద్వారా ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుమ్మును గుట్టలు చేసి గుట్టలు తొలగిస్తున్నారు. గుట్టలు తొలగించిన అనంతరం పంచాయితీ సిబ్బంది తొలగించిన ప్రాంతంలో నీరు చల్లే ఏర్పాట్లు చేస్తున్నారు. నీరు చల్లడం వలన కొద్దోగొప్పో రహదారులపై మిగిలిపోయిన దుమ్ము సైతం తొలగిపోయే అవకాశం ఉంది. దుమ్ము పేరుకుపోయిన సమయంలో పెద్ద వాహనాలైన లారీ, బస్సులు వెళ్ళిన తరువాత దుమ్ము భారీగా పైకి లేచి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో దుమ్ము పడుతూ ఉండేది. ఈ దుమ్మును తొలగించడం వలన ద్విచక్ర వాహనదారులకు కొన్ని బాధలు తప్పాయి.

## యువకుడిపై మారణాయుధాలతో దాడి





**అవనిగడ్డ మేజర్ న్యూస్:** యువకుడిపై మారణాయుధాలతో దాడి చేసి గాయపరచిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అవనిగడ్డ 2 వ వార్డుకు చెందిన యువకుడు ఆకుల శ్రీనివాస్‌పై ముగ్గురు యువకులు ఘర్షణకు దిగి కత్తులు, ఇనుప రాడ్డులతో దాడి చేసి తీవ్ర గాయాలపాలు చేశారు. పరిసర ప్రాంత స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు శ్రీనివాస్‌ను తరలించగా విషయం తెలుసుకున్న అవనిగడ్డ ఎస్.ఐ జి రమేష్ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి ఆకుల శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు సోమవారం చెప్పారు. స్థానికంగా ఉండే ఒక అమ్మాయి వెంట శ్రీనివాస్ పడుతూ అల్లరి చేస్తున్నాడనే ఉద్దేశ్యంతో ఆ అమ్మాయి తండ్రి, బాబాయి, మరో వ్యక్తి కలిపి దాడికి పాల్పడ్డారని చెప్పడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## న్యాయవాదికి బార్ అసోసియేషన్ సంఘీభావం




**గన్నవరం, మార్చి 25, మేజర్ న్యూస్ :** గన్నవరం సీనియర్ న్యాయవాది సిహెచ్ అంజయ్య పై తన కార్యాలయంలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని మహిళలు దాడికి పాల్పడ్డారు. సోమవారం గన్నవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించి అంజయ్యకు సంఘీభావం తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యల నుంచి, దుండగుల నుంచి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.

## కేశినేని చిన్నిని కలిసిన నందిగామ నాయకులు



**నందిగామ, మార్చ్ 25, మేజర్ న్యూస్:** తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని మర్యాదపూర్వకంగా నందిగామ పరిసర ప్రాంత నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నుపాటి సాంబశివరావు (శివయ్య), దాములూరి మధు, టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఈవూరి వినోద్, కొంగర బ్రహ్మయ్య,కొత్త శ్రీరామ్మూర్తి, కోవెలమూడి సురేష్, చిరుమామిళ్ల వీరయ్య, చంద్రా ప్రసాద్, కొల్లూరు నాగేశ్వరావు, కొటారు నరసింహారావు, చింత శ్రీనివాసరావు, కాకర కాయ గ్రామ సర్పంచ్ రామారావు, వెజండ్ల వంశిధర్, వడ్లమూడి శ్రీనివాసరావు, వడ్లమూడి నరేష్, వడ్లమూడి నరేంద్ర, పలు గ్రామాల నుండు సీనియర్ నాయకులు యువత 100కి పైగా పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న అంబటి మురళీ కృష్ణ





**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న వైయస్సార్సీపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ప్రచారంలో ముందున్నారు. గత రెండు సంవత్సరాలుగా బజరంగ్ ట్రస్ట్ ద్వారా జగన్నామ సేవా కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని పొన్నూరు, చేబ్రోలు, పెద్దకాకాని మండలాల్లోని అన్ని గ్రామాల్లో గుండె కంటి పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయినవారికి ఉచితముగా ఆపరేషన్ చేయించి వారి బాగోగు అంబటి మురళీకృష్ణ ఇప్పటికే నియోజకవర్గ ప్రజలకు దగ్గరయిననియోజకవర్గ సమన్వయకర్తగా, అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఇప్పటికే పలువురు అసమ్మతి నాయకులను,అన్ని వర్గాల ముఖ్యులను కలిసి పార్టీ గెలుపు కోసం పనిచేయాలంటూ కలిసిన ఆయన ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయడానికి పలువ్యూహాలు రచించడంతోపాటు ప్రజలకు దగ్గర ఎందుకు మూడు మండలాలలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉదయం పూట ప్రచారం చేపట్టి సాయంత్రం బహిరంగ సభలు పెడుతూ ప్రజలకు దగ్గరవుతున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరుతున్నారు.. మరో ప్రక్క ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి అయిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై అవినీతి ఆరోపణలు చేస్తూ గెలుపు పై సవాల్ విసిరుతున్నారు అంబటి మురళి కృష్ణ. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ ప్రతిరోజు ప్రజల్లోనే ఉంటూ పట్టణం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు దగ్గరవడంలో ముందున్నారు. ఇదే విధంగా ముందుకు సాగితే గెలుపు నల్లేరుపై నడకే అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.పొన్నూరు పట్టణ పరిధిలోని 8వ వార్డు, 9వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఆయనకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు. పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## 'క్షయవ్యాధిపై' అవగాహన కలిగుండాలి

**ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జునరావు**



**తెనాలి,మేజర్ న్యూస్:** తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని క్షయ వ్యాధి నిర్మూలన విభాగ వైద్యాధికారి డాక్టర్ కలగొట్ల రాధిక ఆధ్వర్యంలో ఆదివారం "ప్రపంచక్షయవ్యాధి నిర్మూలనాదినోత్సవ"ర్యాలీని మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థిలచే ఘనంగా నిర్వహించారు.గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ పి.మల్లికార్జునరావు, వైద్యాధికారి డాక్టర్ కలగొట్ల రాధిక పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండి,క్షయవ్యాధి నియంత్రణలో భాగస్వాములు కావాలన్నారు. టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ కలగొట్ల రాధిక మాట్లాడుతూ క్షయవ్యాధి ఊపిరితిత్తులకు, చర్మమునకు, ఎముకల కుకూడా వ్యాపించవచ్చని, ఊపిరితిత్తులకు వచ్చేవ్యాధి అత్యంత ప్రమాదకర మైనదని తెలిపారు.మార్తా గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక శక్తి లోపిస్తే క్షయవ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ అన్నారు.అనంతరం వైద్యాధికారులచే క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. సమావేశం అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నివారణలో ప్రతిభ కనబరిచిన వైద్య సిబ్బందికి ఎన్జీవోలకు ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రెహమాన్,యుయల్బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, స్టాఫ్ నర్స్ పద్మావతి,నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి,హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, ఎల్.డి కంప్యూటర్ పఠాన్ ఉందాద్ఆలీఖాన్,మల్లిక,టిబి సూపర్వైజర్ డాక్టర్ పల్లెకొండరవికుమార్ పాల్గొన్నారు.



## ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

**- చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ, సిఐ, ఎస్ఐ, ఏఎస్ఐలను అభినందిన ఎస్పీ**

**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్:** మైనర్ బాలికను మోసం చేసి,ఉడాయించి పారిపోయిన, నిందితుడిని తెనాలి వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెనాలి డిఎస్పి ఎమ్. రమేష్ బాబు మాట్లాడుతూ తెనాలిలోని ఓ ప్రైవేటు స్టాల్ లో పనిచేస్తున్న మైనర్ అమ్మాయిని గుజరాత్ కు చెందిన ప్రశాంత్ జగదీష్ ఫడత్రే (21)ప్రేమిస్తున్నానని నమ్మించి ఆమెన్ గర్భవతిని చేసి ఉడాయించాడు. దీనిపై జనవరి 29వ తేదీన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు,డిఎస్పి ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో సీఐ జి.దశరథరామయ్య ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామన్నారు. తమ సిబ్బంది ఎస్సై వై.సుబ్బయ్య, ఎఎస్ ఐ,కె. రత్నరాజు, కానిస్టేబుల్ షరీఫ్ పోలీసు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్ టౌన్ లో ఉన్న ఫడత్రేని అరెస్ట్ చేసి తీసుకు వచ్చి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. కేసును చాకచక్యంగా ట్రేస్ అవుట్ చేసిన సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారని,ఈ మేరకు వీరు ముగ్గురికి అభినందన పత్రాలను అందజేశారు. సమావేశంలో వన్ టౌన్ సీఐ జి.దశరథరామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఘనంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

**ఉర్రూతలూగించిన సింగర్ నీతిమోహన్..**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజుల కిందట ప్రారంభమైన విద్యార్థుల సాంస్కృతిక ఉత్సవం ఆదివారం రాత్రి ఘనంగా ముగిసింది. చివరిరోజైన ఆదివారం రాత్రి జరిగిన ప్రఖ్యాత బాలీవుడ్ సింగర్ నీతి మోహన్ మ్యూజికల్ షో విద్యార్థులను ఉర్రూతలూగించింది.వేలాది మంది విద్యార్థుల కేరింతలతో యూనివర్సిటీ క్యాంపస్ హోరెత్తింది.టాలీవుడ్, బాలీవుడ్ సినీ గేయాలతో సింగర్ నీతి మోహన్ విద్యార్థులను అలరించింది.ఈ సంద ర్భంగా శాస్త్రీయ సంగీతం, నృత్యం, థియేటర్ ప్రదర్శనలు జరిగాయి. విజేతలకు యూనివర్సిటీ యాజమాన్యం బహుమతులను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్,రేవతీ బాలక్రిష్ణన్,సీఎల్ఎం డైరెక్టర్ సూర్యవంశీ పాల్గొన్నారు.

## నేటి నుంచి యథావిధిగా మంచినీటి సరఫరా

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సంగం జాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్స్ నుండి గుంటూరు నగరానికి తాగు నీటి సరఫరా జరిగే పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమ్మతు పనులను సోమవారం నుండి ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారని, మంగళవారం ఉదయానికి పనులు పూర్తి చేసి సాయంత్రం పాక్షింగా, బుధవారం ఉదయం నుండి పూర్తి స్థాయిలో తాగు నీటి సరఫరా జరుగుతుందని కమీషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ సంగం జాగర్లమూడి నుండి గుంటూరు నగరానికి త్రాగునీరు సరఫరా చేసే 685 ఎం.ఎం. దయా సిఐ పంపింగ్ మెయిన్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తు పనులను ఇంజనీరింగ్ అధికారులు సోమవారం ఉదయం నుండి చేపడుతున్నారని తెలిపారు. లీకు మరమ్మతు పనులను నిర్దేశిత షెడ్యులు మేరకు మంగళవారం ఉదయానికి పూర్తి చేసి సాయంత్రం నుండి సరఫరా పునరుద్ధరణ చేపట్టడానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. మంగళవారం సాయంత్రం పాక్షికంగా బుధవారం ఉదయం నుండి పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

## కృష్ణ ప్రసాద్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తాం



**తెనాలి,మేజర్ న్యూజ్:** దళిత స్వరాన్ని పార్లమెంట్ లో నిర్భయంగా వినిపించగల సత్తాఉన్న తెలంగాణ మాజీ డీజీపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను బాపట్ల పార్లమెంట్ కు కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రావడం రాష్ట్ర దళితజాతి అదృష్టమని దళిత మీడియా ట్రస్ట్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, తెదేపా నాయకులు మూల్పూరు మాణిక్యరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో గుంటూరు జిల్లా ఎస్పీగా పని చేసిన కృష్ణప్రసాద్‌కు బాపట్ల పార్లమెంట్ పరిధిలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఆయన చేపట్టిన మలుపు కార్యక్రమం ద్వారా వేలాది దళితులకు జీవనోపాధిగా మారిందన్నారు.అమృతలూరు మండల జనసేన పార్టీ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ వైసీపీ ఓటు బ్యాంకు నుండి కూటమి అభ్యర్థులకు ఓట్లు పదేవిధంగా తాము బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఆరు నియోజక వర్గాలలో పర్యటిస్తామన్నారు. వేమూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ గల్లా వెంకట కోటేశ్వరరావు సొమ్ము బీజేపీది సోకు జగన్ ది అనే విధంగా ప్రచారాలు జరుగుతున్నాయని వాపోయారు. కార్యక్రమంలో కొల్లూరు మండల బీజేపీ కన్వీనర్ ఎ.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో మనోహరం ఎన్నికల ప్రచారం



**తెనాలి, మేజర్ న్యూస్:** టీడీపీ, జనసేన, బీజేపీ తెనాలి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం రూరల్ మండలం గుడివాడ గ్రామంలో సోమవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు.గతంలో తెనాలికి మనోహర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు.2024 ఎన్నికల్లో మనోహర్ ను గెలిపిస్తే నాటి అభివృద్ధి మరలా చూస్తారని గుర్తుచేశారు.ప్రచారంలో వెళ్తుంటే మనోహర్ అభివృద్ధి గురించి ప్రజలు మాట్లాడుతున్నారని మనోహరం తెలిపారు. కార్యక్రమంలో ఆమె వెంట తోట నరేంద్ర తదితరులు ఉన్నారు.

## అంబరాన్ని తాకిన హోలీ సంబరాలు



జగ్గయ్యపేట టౌన్, మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులు గా ఎస్టీ కమిషన్ సభ్యులు వి. శంకర్ నాయక్ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ దిలీప్ నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలు ఎప్పుడు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అందరూ కలిసి తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. లంబాడీలకు ఎటువంటి కోర్టు సమస్యలు ఉన్నా రాజ్యాంగపరంగా వచ్చిన హక్కులను ఎవరైనా కాలరాస్తే తనకు తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని దిలీప్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చిట్టిబాబు ఎంఈఓ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్వార బాయ్ సేవా సంఘం అధ్యక్షులు శ్రీ బద్దు నాయక్, ఎంఈఓ రవీందర్, శివరాం నాయక్, కృష్ణా నాయక్, ప్రేమ్నాద నాయక్ ,డిప్యూటీ తహసిల్దార్ శీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అగ్రహారం పాఠశాల విద్యార్థులచే ప్రత్యేక కోలాట కార్యక్రమం నిర్వహించారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : తాతయ్య



జగ్గయ్యపేట టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శంఖారావం కార్యక్రమం పట్టణంలోని డివిఆర్ నగర్ లో నిర్వహించారు. తాతయ్య ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, కొల్లి మార్షల్ స్టాలిన్, మీసాల చిట్టిబాబు, అట్లూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం మురళి,త్రిపురనేని మురళి,చావచందు,ఇంటూరి రంగా తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కళ్యాణోత్సవములు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక పాతగుంటూరు సుద్దపల్లి డొంక శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల 26వ కళ్యాణ బ్రహ్మోత్సవములు సోమవారం వైభవంగా ముగిశాయి. గణపతి పూజ, పుణ్యాహవచనం, తులసీపూజ, గోపూజ, సువాసినీ పూజ, అయ్యప్పస్వామికి మహన్యాసపూర్వక సహస్ర రుద్రాభిషేకం, సహస్రనామార్చన, లక్ష్మీతిరుతమ్మ గోపయ్య స్వాముల మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. సామూహిక లలితా పారాయణం, కుంకుమార్చనలు జరిగాయి. యం.య ల్.ఏ. షేక్ మహమ్మద్ ముస్తాఫా, వై.సీ.పి. తూర్పు యం.ఎల్.ఏ. అభ్యర్థి షేక్ నూరి ఫాతిమ, టి.డి.పి. ఎం.యల్.ఏ. అభ్యర్థి మహమ్మద్ నజీర్ పాల్గొని వారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవమూర్తులకు రథోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, బాణాసంచా వెలుగులు, కోలాట, చక్క భజనలు, విద్యుత్ ద్వీపకాంతుల నడుమ నగరంలోని ప్రధాన వీధులలో నగరోత్సవం జరిగింది. నగరోత్సవం దారి పొడవున భక్తులు వారులతో, హారతులతో ఘన స్వాగతం పలికారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి అధ్యక్షులు తలారి రాము, కార్పోరేటర్ యల్లావుల అశోక్, పొదిలి మహేష్, కుర్రా పున్నారావు, దానబోయిన కోటేశ్వరరావు, బిచ్చాల కృష్ణ, చిన్నబోయిన వెంకటేశ్వరరావు (గోపాలకృష్ణ), రుద్ర వాసు, కడియాల శ్రీనివాసరావు, రాచకొండ బుజ్జి తదితరులు పర్యవేక్షించారు.

## రాగ ద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకచోటకి చేర్చే పండాగే ఈ హోలీ



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : 87- మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మహిళా ఓటర్లకు ఓటు యొక్క ఆవశ్యకత మరియు ఎన్నికలలో ఓటరు పాత్ర పై అవగాహన కల్పించుట కొరకు "కలర్ ఫుల్ ఎలెక్షన్స్"లి అనే నేపథ్యంతో హోలీ పర్వదిన సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరిలోని సికే జూనియర్ కళాశాల నందు మహిళా ఓటర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా 87- మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియా తొలుత నగరపాలక సంస్థ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ, పాటల పోటీ, మ్యూజికల్ చైర్ పోటీలను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఓటర్లకు,సిబ్బంది కి హోలీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఓటు యొక్క విశిష్టతను గురించి, ప్రతీ ఓటరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలో తన అత్యున్నత బాద్యతను నిర్వర్తించాలని అన్నారు. హాజరైన ఓటర్ల నుద్దేశించి మాట్లాడుతూ దేశం లో యంగ్ ఓటర్స్ ఫస్ట్ టైం పోలింగ్ స్టేషన్ కి వచ్చి ఓటు వేసినప్పుడు ఆ సంతోషమే వేరని కావున ప్రతి ఒక్కరు కూడా కచ్చితంగా మే.13 న జరగబోయే పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. 2019 ఎలక్షన్లలో 86% పోలింగ్ నమోదు అయినది ఈసారి 100% చేరేలా కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలానే ఈ హోలీ సందర్భంగా నియోజక వర్గ ప్రజలు అందరూ జీవితంలో చిన్న చిన్న ఒడిదుడుకులను అధిగమించి ఎప్పుడూ కూడా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి ఈ సంవత్సరం అంతా చాలా ప్రత్యేకంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతో ఈ హోలీ దేశం అంతా జరుపుకుంటుంది అటువంటి హోలీ రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ అందరిని కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. అనంతరం మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు, పాటల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. లి"నేను ఆగిపోలేదు అలిసిపోలేదు నేను ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఖచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వస్తున్నాను అనే నినాదంతో మహిళలతో ఏర్పాటు చేసిన మ్యూజికల్ చైర్స్ గేమ్ ప్రత్యేకాకర్షణగా నిలిచింది అనంతరం సరదా గా సిబ్బంది మరియు హాజరయిన ఓటర్లతో కలిసి హోలీ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ నిర్మల్ కుమార్., అడిషనల్ కమీషనర్ ఎన్. ప్రకాష్ రావు, డిప్యూటీ కమీషనర్ బి. శివారెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ వి.ఎం. లక్ష్మీపతి రావు, మంగళగిరి, తాడేపల్లి, తహశీల్దార్, ఎండీవో, నగరపాలక, రెవిన్యూ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జై.. జై.. శ్రీ లక్ష్మీనరసింహా..!



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవారి దివ్య రథోత్సవం వైభవంగా సాగింది. పానకాల లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మో త్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి వారి దివ్య రథోత్సవం సోమవారం సాయంత్రం వేలాదిమంది భక్తుల జయ జయ ద్వానాల మద్య కన్నుల పండువగ సాగింది. మంగళగిరి తిరునాళ్లకు పేరుకు తగ్గట్టుగా అశేష జనవాహినితో భక్తజనంతో పోటెత్తింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలక ఘట్టమైన నృసింహుని మహా రథోత్సవం వైభవంగా జరిగింది. గుంటూరు కృష్ణ ప్రకాశం జిల్లాల నుండే కాక రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీనితో పట్టణ వీధులు జనసందోహంతో క్రిక్కిరిసి పోయాయి. జై జై లక్ష్మీ నరసింహ, గోవిందా, గోవిందా, అంటూ భక్తుల నామ స్మరణలు, గణ గణ గంటల మోతలు నడుము నృసింహని దివ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత సర్వా లంకరణ భూషితుడైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చరణాల మధ్య రథ రూడుల్ని గావించారు. అనంతరం ఆలయ రథ యాజ్ఞకులు వాసు దేవాచార్య ఆధ్వర్యంలో శాస్త్ర ప్రకారం ప్రధాన హోమాన్ని నిర్వహించి అన్నపు రాసుల్ని కుంభంగా పోసి బలిహారం గావించారు. అలాగే రథ అది దేవతను ఆవాహన గావించారు. గుమ్మడి కాయలు పలు రకాల అలంకరణలతో శోభాయ మానంగా వెలుగొందుచు సరికొత్త శోభ సంతరించుకున్న ఈ మహా రథానికి ముందు పలువురు టెంకాయలు కొట్టి హారతులు ఇచ్చారు. ఆలయ వెలుపల నుండి కల్యాణ లక్ష్మి నరసింహ స్వామి అధిరోహించిన పెద్ద రథాన్ని పెద్దపెద్ద మూకులు కట్టి ప్రధాన వీధి గుండా నృసింహ జపం చేస్తూ రంగులు జల్లు కుంటూ ఆంజనేయ స్వామి మిద్దె వరకు భక్తులు లాక్కొని వెళ్లి తిరిగి రథ శాల కు చేర్చారు. యువనేత నారా లోకేష్ సోమవారం మధ్యాహ్నం శ్రీవారి రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. శ్రీమాన్ మాడభూషి వేదాంతాచార్యులు నేతృత్వాన సాగిన ఈ ఉత్సవంలో నమో లక్ష్మీ నారసింహ నామస్మరణతో మంగళగిరి వీధులు హోరెత్తాయి. భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సాగిన స్వామివారి రథోత్సవంలో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలతో దివ్యరథాన్ని శోభాయమానంగా అలంకరించారు. స్వస్తి శ్రీ చాంద్రమానేన శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధపౌర్ణమి సందర్భంగా కన్నుల పండువగా సాగిన ఈ రథోత్సవంలో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసిన మంగళగిరి పద్మశాలీయ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథ చక్రాల బృందం కమిటీ సభ్యులను యువనేత లోకేష్ అభినందించారు. కాగా రథోత్సవంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్య ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. రథోత్సవంలో ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ ఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు ఎస్ఐలు, సిఐలు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎండోమెంట్ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు .పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు భక్తులకు ప్రసాదం, పులిహోర ,మజ్జిగ ఏర్పాటు చేశారు.

## అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



చల్లపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న అద్దంకి నాంచారమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచటంతో పలు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్తంభం వద్ద దీపారాధనలు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు, వస్త్రాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గడిచిన 15 రోజులుగా అమ్మవారు పంచాయతీ పరిధిలో ఇంటింటికి వెళ్లి భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్నారు. జాతర మహోత్సవంలో భాగంగా తీన్ మార్ వాయిద్యాలు, డప్పు కళాకారులు, మురళీ కోలాటాలతో అమ్మవారి జాతర మహోత్సవం కన్నుల విందుగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గురు ప్రసాద్, ఆకుల వెంక ట్రామయ్య, కెవిఎన్.కె. కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. చల్లపల్లి సీఐ సిహెచ్.నాగ ప్రసాద్, ఎస్ఐలు చిన్నబాబు, వైవి.సత్యనారాయణల ఆధ్వర్యంలో అవాంచనీయ సంఘటనలు ఉత గకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# పవన్ కళ్యాణ్ దే పిఠాపురం పీఠం



గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పిఠాపురం రెల్లి సంఘీయులతో జరిగిన ఆత్మీయ సమావేశ వివరాలను వెల్లడించిన జిల్లా జనసేన అధికార పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ఓటమే లక్ష్యంగా వైసీపీ నేతలు మహా కుట్రలకు తెరతీసారని, జగన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు, మరిన్ని పన్నాగాలు పన్నినా పిఠాపురం పీఠం పవన్ కళ్యాణ్ దేనని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పిఠాపురంలోని ఒకటవ డివిజన్ అగ్రహారంలో రెల్లి సంఘీయులతో ఆదివారం ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశ వివరా లను సోమ వారం ఆళ్ళ హరి మీడియాకు వివరించారు. తాను రెల్లి కులాన్ని స్వీకరిస్తున్నట్లు ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ ప్రకటిం చారో అప్పటినుంచి ఆయన్ని తమ కుటుంబ సభ్యుడుగా రెల్లి సంఘీయులు భావిస్తున్నట్లు తెలి పారు. పవన్ కళ్యాణ్ తమ ఆత్మ గౌరవాన్ని ఇనుమడింప చేశారన్న కృతజ్ఞత ప్రతీ రెల్లి హృదయంలో దాగుందని పేర్కొన్నారు. పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేయటం తమ అదృష్టంగా భావిస్తున్నామని , ఆయన్ని గెలిపించుకోవడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని రెల్లి సంఘీయులు తెలపటం శుభపరిణామమని ఆళ్ళ హరి తెలిపారు. రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకరరావు మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయం చరిత్రలో నిలిచిపోయేలా అం దించటానికి రెల్లి జాతి సంసిద్ధంగా ఉందన్నారు. రెల్లి జాతి పెద్దలు పాపారావు మాట్లాడుతూ తమ జాతి ఎదురుకుంటున్న సమస్యల్ని ఒక నివేదిక రూపంలో పవన్ కళ్యాణ్ కు అందిస్తామన్నారు. మా కష్టాలపై , రెల్లి జాతి జీవనవిధానంపై పవన్ కళ్యాణ్ కు పూర్తి అవగాహన ఉందని , ఆయన వస్తేనే తమ జాతికి మేలు జరుగుతుందని పాపారావు తెలిపారు. అనకాపల్లి రెల్లి నేత కోన అప్పారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీ పరుడుని అసెంబ్లీకి పంపే ప్రతీ ఓటు ఎంతో గర్వపడుతుందని తెలిపారు. కాకినాడ జిల్లా టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు బండి నరేంద్ర ... మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని, పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. మన గుర్తు గాజు గ్లాస్ , మన నాయకుడు పవన్ కళ్యాణ్ అంటూ స్ఫూర్తి నిచ్చేలా నరేంద్ర ప్రసంగించారు. అనంతరం పిఠాపురం ఒకటవ డివిజన్ జనసేన అధ్యక్షుడు అల్లం కిషోర్ ఆధ్వర్యంలో రెల్లి సంఘీయులతో కలిసి డివిజన్ లో పర్యటించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు గడ్డం రోశయ్య, సయ్యద్ షర్ఫుద్దీన్, షేక్ నాజర్ వలి, నరసింహ, నందూరి స్వామి, నాని, విజయ్ , సాంబ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా పుష్పయాగం





గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పద్మావతి అమ్మవారి పౌర్ణమి అమ్మవారి జన్మదినం సందర్భంగా నిశ్చల్ నరసింహం, సిమ్రాన్‌కౌరు, కపిలవాయి కార్తీక్‌ల సౌజన్యంతో పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య అధ్యక్షత వహించారు. శ్రీ విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతీ మహాస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. సభలో సాహితీవేత్తలు మల్లాది కైలాసనాథ్, నోరి నారాయణమూర్తి, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందజేస్తాం.. నారా లోకేష్

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల. మండలంలోని పేరుగలపూడి ,దుగ్గిరాల గ్రామంలోని చెన్నకేశవ నగర్ లో ఎన్డీఏ అభ్యర్థి నారా లోకేష్ రచ్చబండ కార్యక్రమంను. కాలనీలో నివాస ముంటున్న మహిళలు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ఎటువంటి చార్జీలు పెంచలేదని, 130 సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందన్నారు .2019లో తాను ఓడిపోయినప్పటికీ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అనునిత్యం పనిచేస్తున్నానని అన్నారు .స్వల్ప మెజార్టీతో తాను ఓడిపోయిన 29 సంక్షేమ పథకాలు అమలు. చేస్తున్నానని అన్నారు .దుగ్గిరాలలో స్త్రీలకు స్త్రీ శక్తి పేరు మీద కుట్టు మిషన్లు అందించి ఉచితంగా శిక్షణ ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నారా లోకేష్ అన్నారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు ప్రజలకు ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని .అదేవిధంగా గ్రామస్తులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని నారా లోకేష్ అన్నారు. ప్రతిపక్షంలో ఉండి కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్తు



చార్జీలను 9సార్లు ఆర్టీసీ చార్జీలను మూడుసార్లు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలనుపెంచడం. జరిగిందన్నారు 25 సంవత్సరాలు పాటు రెండు కుటుంబాలు పరిపాలించారని ఆ నాయకులను మీరు ఆదరించి దీవించారన్నారు .దుగ్గిరాలలో గాని మంగళగిరిలో గాని ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ప్రజలను ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థ. అస్తవ్యస్తంగా ఉందన్నారు .వైసిపి ల్యాండ్ మాఫియా అకృత్యాలకు చేనేత వర్గానికి చెందిన సుబ్బారావు కుటుంబం బలవడంతో అమ్మాయి అనాదిగా నిలిచిందని లోకేష్ అన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ అమ్మా యికి అండగా నిలుస్తానని హామీ ఇవ్వడం జరిగిం దన్నారు .అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మీరందరూ గట్టిగా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నారా లోకేష్ ప్రజలను కోరారు. రాబోయే 2024 ఎన్నికలలో తమను గెలిపిం చాలని దేశ విదే శాలు చెప్పుకునే విధంగా మంగళగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేయడం జరుగు తుందని నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురా లు కేశంనేని శ్రీ అనిత మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి చంటి, కే .జస్వంత్, గద్దె వాసు, చిరంజీవి, నూకతోట రవి, యే ళ్ల జయలక్ష్మి ఉ,న్నం ఝాన్సీ, పసు పులేటి సాయి చైతన్య, యేమినేని కోటేశ్వరరావు, పాటి బండ్ల కృష్ణ ప్రసాద్ ,కొరటాల సురేష్ శంకర్ నాయక్, మంగు నాయక్, జంపాల నరేంద్ర చం దూరు ఉమామహేశ్వరరావు, కొంగర జోగేంద్ర ఆవుల ఉమామహేశ్వరరావు, జంపాల కుసుమకు మారి. పొన్నం సాంబశివరావు మహిళలు పార్టీ కార్యక ర్తలు యువకు లు తదితరులు పాల్గొన్నారు .తదనంతరం లోకేష్ ను కూటమి నాయకులు పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో సన్మానించారు. .

# ఏప్రిల్ రెండో వారంలో ఏపి ఇంటర్ 2024 ఫలితాలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు పూర్తైన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన ఈ పరీక్షలకు 9,99,698 మంది విద్యార్థులు హాజరయ్యారు. 2023–24 విద్యాసంవత్సరానికి రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులతో కలిపి మొత్తం 10,52,673 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మొదటి ఏడాది 5,17,617 మంది, రెండో ఏడాది 5,35,056 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం విద్యార్థుల్లో పరీక్షలకు 52,900 మంది గైర్హాజరయ్యారు. ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో 75 మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు యత్నించారు. వీరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇక ఇప్పటికే ఇంటర్ సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 4వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత వెనువెంటనే రెండో వారంలోనే ఫలితాలు విడుదల చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# బీసీలపై వైసీపీ ప్రభుత్వం దాడులు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం లో బీసీలపై వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలకు బలైన చేనేత కుటుంబానికి సంఘీభావంగా కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నజీర్ ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలు అడ్డుకట్ట లేకుండా పోయింది. కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత కుటుంబం కష్టపడి సంపాదించుకున్న మూడు ఎకరాల భూమిని భూహక్కు చట్టం ద్వారా కాజేస్తే ఏం చేయలేని పరిస్థితుల్లో కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు కుటుంబం. వైసీపీ నాయకుల అరాచకాలు చరన గీతం పాడే రోజులు దగ్గర్లో ఉన్నాయని త్వరలోనే ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక బీసీలపై దాడి చేసిన ప్రతి ఒక్కరిని శిక్షిస్తామన్నారు . ఎన్నికల కోడ్ వచ్చిన సమయంలోను వైసీపీ దుర్మార్గాలకు ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. గతంలోనూ రేపల్లెలో వెంకటసుబ్బయ్యను అమర్నాథ్ నుఅత్యంత దారుణంగా హతమార్చారు. ఈ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు రక్షణ లేకుండా పోయింది. సంఘటన జరిగి 24 గంటలు గడుస్తున్న ఇంతవరకు స్పందించని ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి కి బీసీలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ముఖ్యమంత్రి జిల్లాలోనే బీసీలకు రక్షణ లేకపోతే ఈ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఏం రక్షిస్తాడు. ఈ వైసీపీ అరాచక ప్రభుత్వంలో బడుగు బలహీనవర్గాలకు మాన ప్రాణాలకు ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. బీసీలపై చేసే దాడులను వేధింపులను తెలుగుదేశం పార్టీచూస్తూ ఊరుకోదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఘటనపై న్యాయ విచారణ జరిపి నిందితులను తప్పకుండా శిక్షిస్తామన్నారు. నిందితులకు శిక్ష పడేంతవరకు బీసీలకు న్యాయం జరిగేంతవరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు బతిన శంకర, గుడిపల్లి వాణి,దయారత్నం, ముకుందరావు,గుడిపల్లి నవీన్, బలరాం, సోమశేఖర్, కరీముల్లా, వినోద్, గొడుగు శంకర్, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# 30వ తేదీ నుంచి పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రారంభం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పిఠాపురం నుంచి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. పవన్ కళ్యాణ్ పోటీ చేసే పిఠాపురం నుంచే ఎన్నికల శంఖారావం పూరిస్తారు. ఈ మేరకు సోమవారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి వెళ్తానని... అందుకు అనుగుణంగానే పర్యటన షెడ్యూల్స్ రూపొందించాలని స్పష్టం చేశారు. మూడు విడతలుగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ప్రతి విడతలో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్ళేలా షెడ్యూల్ ఉండాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పిఠాపురం వెళ్ళిన తొలి రోజు శక్తిపీఠమైన శ్రీ పురూహూతిక అమ్మవారి దర్శనం చేసుకొంటారు. అక్కడ వారాహి వాహనానికి పూజలు చేయిస్తారు. అనంతరం దత్తపీఠాన్ని దర్శిస్తారు. ఈ రోజు నుంచి మూడు రోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలోనే ఉంటారు. ఈ క్రమంలో పార్టీ నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తారు. క్రియాశీలక కార్యకర్తలతో మండలాలవారీగా సమావేశాలు ఉంటాయి. కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, బీజేపీ నాయకులతో భేటీలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పిఠాపురం నుంచే రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పిఠాపురం నియోజకవర్గంలోని బంగారు పాప దర్గా సందర్శన, క్రైస్తవ పెద్దలతో సమావేశం ఉంటాయి. సర్వమత ప్రార్థనల్లో పాల్గొంటారు. ఉగాది వేడుకలను పిఠాపురంలో నిర్వహిస్తారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం





**పొన్నూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఇటికంపాడు రోడ్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, పొన్నూరు జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కెండేయులు బాబులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పొన్నూరు మున్సిపల్ పరిధిలోని 25, 26, 27, 28, 29 వార్డులకు చెందిన ముస్లిం మైనార్టీ సోదరులతో ఇటికంపాడు రోడ్డులో ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో పలు వార్డులకు చెందిన మైనారిటీ ప్రజలు తమ సమస్యలను నరేంద్ర కుమార్‌కు వివరించారు. ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం ఇమామ్లు, మోజాంలకు జీతభత్యాలు మసీదుల రిపేర్లకు అమౌంట్, రంజాన్ తోఫా, అబ్దుల్ కలాం విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలని వారు కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పింఛన్లు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొంతమందికీ కొన్ని కారణాలు వల్లన తీసివేసింది తీసివేసిన పింఛన్లు మరల ఇప్పించవలిసిందిగా కోరారు. ఆయా వార్డులలోని మైనారిటీ నిరుపేదలకు అర్హత కల్గిన వారికి ఇల్లు స్థలాలు ఇప్పించాలని సొంత స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కోరారు. నిర్మాణంలో నిలిచిపోయిన షాదీఖానాను పూర్తి చేయాలని ఈద్గాను, ముస్లింల ఖబరస్తాన్లను పూర్తిచేయాలని, ముస్లింలకు ఈద్గా, కబురస్తాన్లు సరిపోవడం లేదని కొంతమంది ముస్లిం పెద్దలు సూచించారు. ఈ ప్రాంతంలో మరొక ఈద్గాను, కబరస్థాన్ ను ఏర్పాటు చేయాలని కోరారు... పట్టణంలోని పలు వార్డులలో కొత్త రోడ్లను, సైడ్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ముస్లిం మైనారిటీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముస్లింలు, ముస్లిం మహిళలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్టల సందర్భంగా రామాలయంలో

# కొనసాగుతున్న ప్రత్యేక పూజలు





**కంచికచర్ల మార్చి 25 మేజర్ న్యూస్ :** కంచికచర్ల లో నూతనంగా పూర్తి రాతి కట్టడంతో నిర్మాణం పూర్తిగావించుకున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవస్థానములో విగ్రహ ప్రతిష్టామహోత్సవం సందర్భంగా గత రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో వేదమంత్రోచ్చారణల మధ్య విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము పంచగవ్య ఆరాధన, పంచ గవ్యప్రాశన, వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణ, అక్షి విమోచన, అగ్నిమధన, ప్రధాన అగ్ని, ప్రణయనం నవకలశ స్నపన, పంచగవ్యాధి వాసం, అధివాసాంగ హోమం, నీరాజనం, పంచాగ్ని ప్రణయనం, నవగ్రహ స్థాపన, నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, ఉక్తహోమములు ఘనంగా జరిగాయి. ఆగమ ప్రవర శ్రీమాన్ బృందావనం ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో, శ్రీమాన్ ఆగమ ప్రవర శ్రీ భాష్యం వెంకటరామ శేషభట్టర్ (తారంబాబు) వారి నేతృత్వమున సమర్ధులైన ఋత్విక్ వరేణ్యుల సహాయ సహకారములతో ప్రత్యేక పూజలు, హోమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. వందలాదిగా దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈనెల 28 ఆలయంలో ప్రతిష్టించనున్న మూలవిరాట్ విగ్రహాలకు, ధ్వజ స్తంభానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా ఈనెల 28న భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివస్తున్న దృష్ట్యా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

భారీ ఎత్తున అన్న సమారాధనకు చురుకుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. గుడివెనుక భాగంలో అన్నసమారా ధనకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విఐపిల తాకిడి కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వేసవి దృష్ట్యా త్రాగు నీటికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా టెంట్లు వేసి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు ధ్వజస్తంభ, స్వామివార్ల ప్రతిష్టా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని, స్వామిని దర్శించి, తీర్ధ ప్రసాదములను స్వీకరించి అన్నసమారాధనలో పాల్గొని తరించగలరని ఆలయ అభివృద్ధి కమిటి విజ్ఞప్తి చేసింది.



## వాట్ నెక్స్ట్ ఆఫ్టర్ టెన్త్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 31.03.2024న మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఆర్.కె.ప్యారడైజ్ ఎదురుగా ఉన్న ఛాలెంజ్ కోచింగ్ సెంటర్‌లో పదవ తరగతి తరువాత ఎలాంటి కోర్సులు చేయవచ్చు అనే విషయంపై సాయంత్రం 4గం నుండి 6గం ల వరకు అవగాహన సదాస్సు నిర్వహించడును. ఏ కోర్సుకి ఎలాంటి అవకాశాలు ఉంటాయి, మనం చదువు కోవాలనుకునే కోర్స్‌లో అడ్మిషన్ పొందటం ఎలా, మనం చదవాలను కునే కోర్స్‌కి ఎంట్రన్స్ ఉంటే దాని కోసం ఎలా ప్రిపేర్ కావాలి ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానం అందిస్తారు.

## తెలుగు రైతు అధ్యక్ష పదవికి భావిశెట్టి రాజీనామా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇవ్వనందుకు నిరసనగా నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు భావిరెడ్డి వెంకటేశ్వరరావు పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రాన్ని విలేకరులకు చూపించారు. సోమవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నివాసంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు తెలుగుదేశం టిక్కెట్ కేటాయించాలని లేకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని ప్రకటన చేసి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. భావిరెడ్డి 1984 నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారని, ప్రతి ఎలక్షన్‌లో అవనిగడ్డ నియోజకవర్గంపై వివక్ష చూపుతున్నారని నిరసనగా రాజీనామా చేస్తున్నామని చెప్పి మాట్లాడారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్య కార్యకర్తకు ఎటువంటి న్యాయం జరుగుతుందోనని క్రింది స్థాయి కార్యకర్తలు ఆందోళన చేస్తున్నారన్నారు. మరిన్ని కారణాలు చూపుతూ అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని ఈ రాజీనామా పత్రాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళనారాయణ రావుకు పంపుతున్నట్లు చెప్పారు.



## జీవి ప్రసాద్ రావుకి తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు

**నందిగామ, మార్చి 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ సోమవారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువిందపల్లి ప్రసాద్ రావు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా ఆయనను పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నేతలు, పట్టణ టీడీపీ కౌన్సిలర్లతో కలిసి తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి పార్టీల నందిగామ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సకల శుభాలకు మూలం

### మహా లక్ష్మమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని దంపతులు.



**గుంటూరు, మేజర్ న్యూస్ :** 'మహాలక్ష్మి అంటేనే సకల శుభాలకు మూలం. ఆ తల్లి దయతో రాష్ట్రానికి పట్టిన చీడ త్వరలో వీడిపోవాలి. అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మ సాని చంద్ర శేఖర్ అన్నారు. గుంటూరు నగరంలోని స్థానిక 55వ డివిజన్లో గల బుచ్చయ్య తోటలో ఉన్న శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మవారి దేవస్థానంలో విగ్ర హ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పెమ్మ సాని దంపతులు సోమవారం పాల్గొన్నారు. పెమ్మసాని దంపతులు తొలుత దేవాస్థానంలోకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించగా పెమ్మసాని దంపతులతో పాటు గుంటూరు నసీర్ అహ్మద్ ను సత్కరించారు. అనంతరం భోజన ప్రసాద వితరణలో పాల్గొన్న పెమసాని దంపతులు నాసిర్ భక్తులకు భోజనం వడ్డించారు. జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ఆలయ సేవా సమితి సభ్యులతో పాటు పలువురు టీడీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నీతి, నిజాయితీకి నిలువుటద్దం పురందేశ్వరి

### బీజేపీ సీనియర్ నేత డాక్టర్ భగవాన్ దాస్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో దొరికిన డ్రగ్స్ వ్యవహారంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి ప్రమేయం ఉందని కొంతమంది వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ కే భగవాన్ దాస్ సోమ వారం ఖండించారు. బిజెపిలో పురందేశ్వరి ఎదుగుదలను చూడలేక కొంత మంది నాయకులు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. నీతి నిజాయితీగా రాజకీయాలు చేయడంలో పురందేశ్వరి కి ఉన్న గుర్తింపు ఏ రాజకీయ నాయకుడికి లేదని ఆయన చెప్పారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆమె పరువు ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న నాయకులపై పరువు నష్టం దావా వేయడం సరైన నిర్ణయమని పురందేశ్వరికి సూచించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పురందేశ్వరి పోటీ చేస్తుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని కొంతమంది వైకాపా నాయకులు ఆమె ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని డాక్టర్ భగవాన్ దాస్ హితవు పలికారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్స్ బానిసగా మార్చి వేసిందని ఆయన ధ్వజమెత్తారు. ప్రమాదక రమైన డ్రగ్స్ సరఫరా వెనుక ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టకుండా సిబిఐ దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర బిజెపి అధినేత పురందేశ్వరిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ చవాకులు పేలుతున్న వైసీపీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

# డబుల్ ఇంజన్ లా మంగళగిరిని అభివృద్ధి చేస్తాం



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : నేను, ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ డబుల్ ఇంజన్ మాదిరిగా పనిచేసి మంగళగిరి నియోజకవర్గాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పైన్ వుడ్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత లోకేష్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 20ఏళ్లలో మం గళగిరి ప్రజలకు అవసరమైన రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్, డ్రైనేజి, రైతుబజార్లు, శ్మశానవా టికలు తదితర మౌలిక సదుపాయల కల్పనకు అవసరమైన మాస్టర్ ప్లాన్ తమవద్ద ఉంది, గెలిపిస్తే అభివృద్ధి దిశగా మంగళగిరిని పరుగులు తీయిస్తా మని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో రెండు కుటుంబాలు 25 ఏళ్ల పాటు పాలన సాగించారు. మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమల, ఆళ్ల రామకృష్ణారెడ్డి హయాంలో ఏమైనా అభివృద్ధి జరిగిందా? టీడీపీ పాలనలో కేసులు వేసి మంగ ళగిరి నియోజకవర్గ అభివృద్ధిని ఆళ్ల రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారు. ఎమ్మెల్యేగా కనీసం ఒక్క డ్రెయిన్ అయినా కట్టారా? తాడేపల్లి వాసులకు తాగునీటి కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభిస్తే జగన్ వచ్చిన తర్వాత నిలిపి వేశారన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రికి కనీసం నీటి సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు.

**ప్రభుత్వానికి సమాంతరంగా సంక్షేమం పథకాలు**

2019 ఎన్నికల్లో 5,350 ఓట్ల తేడాతో నేను ఓడిపోయాను. అయినప్పటికీ కసితో పనిచేస్తు న్నా. మంగళగిరి నియోజకవర్గం లో 29 సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వానికి సమాంత రంగా మంగళగిరిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తు న్నా. వాటర్ ట్యాంకర్లు, ఆరోగ్య సంజీవని, పెళ్లి కానుక, చనిపోతే మట్టి ఖర్చులకు రూ.10వేల సాయం, వీవర్స్ శాల, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నైపుణ్య శిక్షణ కార్యక్ర మాలు వంటివి చేపట్టాం. ప్రతిప క్షంలో ఉండగానే ఇన్ని కార్యక్రమాలు చేపట్టాం. రేపు అధికారంలోకి వస్తే ఎన్ని కార్యక్ర మాలు చేపడతామో ప్రజలు ఆలోచించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి తాగు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మంగళ గిరిని బ్లాక్ డెవలప్ మెంట్ విధానంలో అభివృద్ధి చేస్తాం. రోడ్లు, డ్రెయిన్లు, పార్క్ లు, ఆసుపత్రి సదుపాయాలు కల్పిస్తాం. గత ఎన్నికల్లో ఓటమితో అనేక అవమానాలు ఎదుర్కొన్నా. శాసనసభ సాక్షిగా నా తండ్రి, తల్లిని అవమానిం చారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించు కుని 53,500 ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపించండి. ఎన్ని అవాంతరాలు సృష్టించినా ఓర్పుతో ఉండి ఓటుహక్కు వినియోగించుకోండి. ప్రతిఒక్కరూ రోజూ పదిమందికి ఫోన్ చేసి చైతన్యవంతులను చేయండన్నారు.

**జగన్ ముందు సద్దాం హుస్సేన్ దిగదుడుపే..!**

టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లా డుతూ.. జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరి శ్రమ రాలేదు. అమరావతి అభివృద్ధి నిలిచిపోయిం ది. విట్, ఎస్ఆర్, అమృత వంటి యూనివర్సిటీల ను చంద్రబాబు తీసుకువస్తే జగన్ రెడ్డి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేదు. అమరావతి కన్వెన్షన్, బీఆర్ఎస్ మెడికల్ అండ్ హెల్త్ సెంటర్, ఇండో-యూకే హెల్త్ కేర్ సెంటర్, హెచ్ సీఎల్ (జీవో 424) వంటి సంస్థలు అమరావతి రాకుండా రద్దు చేశారు. హైదరాబాద్ ఐ ఇన్ స్టిట్యూట్, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి రాకుండా అడ్డుకు న్నారు. వీటిల్లో సగం వచ్చినా ఈ ప్రాంతం అభివృ ద్ధి చెందేది. చంద్రబాబుకు పేరువస్తుందనే దుగ్ధతో ఇవన్నీ చేశారు. ఇన్ని దుర్మార్గాలు చేసిన వ్యక్తిని ఇప్పటివరకు నేను చూడలేదు. జగన్ కంటే సద్దాం హుస్సేన్ చాలా బెటర్. విధ్వంస పాలనను ఎవరూ ఆమోదించరు. కులాల కురుక్షేత్రం నుంచి ప్రజలు బయటకు రావాలి. జరగబోయే ఎన్నికలు అధికార మార్పిడి వర్గాల కోసం కాదు.. తరాల భవిష్యత్ కోసం. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగిం చుకుని నన్ను,లోకేష్ ను భారీ మెజార్టీతో **గెలిపించాలని కోరారు.**

**యువనేత ఎదుట తాడేపల్లి వాసుల విన్నపాలు**

తాడేపల్లి పైన్ వుడ్ అపార్ట్ మెంట్ వాసులు తమ సమస్యలను లోకేష్ కు తెలియజేస్తూ... కనదుర్గ వారధిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. కాజ్ వే నిర్మించి సమస్య పరిష్కరించాలి. కృష్ణానది పక్కనే ఉన్నా తాగునీటికి ఇబ్బంది పడాల్సి ఉంది. ఎగువభాగాన చెక్ డ్యామ్‌లు నిర్మించి సమస్య పరిష్కరించాలి. హైదరాబాద్ కంటే తాడేపల్లిలో పన్నులు అధికంగా ఉన్నాయి. పన్నులభారం తగ్గిం చడానికి చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీ వ్యవస్థ సౌకర్యంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించా లని కోరారు. విజయవాడకు కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిని ఐటీ హబ్ గా మార్చాల ని కోరారు. యువనేత లోకేష్ మాట్లాడు తూ... రాబోయే అయిదేళ్లలో అన్ని సమస్యలు ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తా. మంగళగిరిలో సుమారు 30వేలమంది స్వర్ణకారులు ఉన్నారు. గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. చేనేతలకు అధునా తన మగ్గాలను ఏర్పాటుచేసి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. చంద్రబాబుతో దెబ్బలాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని యువనేత లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : సామినేని



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమం త్రిని చేయాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక సైనికుడు లాగా పనిచేయాలని రాష్ట్రప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయ భాను అన్నారు. జగ్గయ్యపేట మండలం, తిరుమ లగిరి, చిల్లకల్లు, గుండబోయినపాలెం, బండిపా లెం, పోచంపల్లి గ్రామల నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో నియోజకవర్గ పరిశీలకులు నూతల పార్టీ హనుమయ్యతో కలిసి ఉదయభాను ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 58 నెలలుగా జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమా లు గురించి ప్రజలకు చెప్పా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీ ఇస్తున్న మోసపూరిత హామీలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెదనందిపాడులో ఇద్దరు అధికారులు సస్పెన్షన్

పెదనందిపాడు మేజర్ న్యూస్: పెదనందిపాడు మండలం ఏపీవో ఎ. లక్ష్మీపతి, కంప్యూటర్ ఆపరేటర్- అసిస్టెంట్ అకౌంటెంట్ ఎం. రాజ్యలక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో పనులు చేయకుండానే బిల్లులు పెట్టిన వైనం జిల్లా కలెక్టరు ఎం. వేణుగో పాల్ రెడ్డి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలకు ఆదేశించిన విషయం విదితమే. దాంతో ఏపీవో, కంప్యూటర్ ఆపరేటర్లకు శ్రీముఖాలు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకున్నారు. పనులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకుండానే బిల్లులు పెట్టినందుకు %ూ్రా ా%, కంప్యూటర్ ఆపరేటర్లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు పి.ఉమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులను పెదనందిపాడు మండలం ఎంపీడీవోకు పంపి ఉద్యోగులను విధుల నుంచి తప్పించాలని సూచించారు. ఈ బిల్లుల రూపకల్పనలో సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈ ఆనందరావు విచారణ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ జి. బ్రహ్మయ్యకు డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు పి.ఉమాదేవి లేఖ రాశారు. ఆనందరావు పలు మండలాలలో ఇదేవిధంగా పనులు చేయకుండా బిల్లులు చేసినట్టు గతంలో ఆరోపణలను కూడా ఉన్నాయి. ఇలాంటి పనులు చేయటంలో ఆనందరావు చెయ్యి తిరిగిన వ్యక్తిని అని అంటున్నారు. దీనిపై గుంటూరు డివిజన్ పిఆర్ ఈఈ నుంచి కూడా వివరాలు తీసుకోనున్నారు.

# నరసింహుని బ్రహ్మోత్సవాలలో



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి ఘట్టాలైన శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం, దివ్య రథోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక యూపీహెచ్సీల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో సోమవారం స్థానిక గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష బ్రహ్మో త్సవాలకు వచ్చిన అవసరమైన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ డిఎంహెచ్ఓ డాక్టర్ కె విజయలక్ష్మి ఆదేశాల మేరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండు రోజుల పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. భక్తులు వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నగర పరిధిలోని ఇందిరానగర్, మార్కండేయ కాలనీ, కుప్పురావు కాలనీ, యర్రబాలెం, రామచంద్రాపురం, కుంచనపల్లి యూపీహెచ్సీల వైద్య సిబ్బంది భక్తులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జయలక్ష్మి, హెల్త్ సెంటర్ల ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి



రెంటచింతల మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పాల్వాయి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిన క్రమంలో తాగునీటి సమస్య తీవ్రతరమైంది. గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న బోర్ నుంచి వచ్చే జలం గ్రామస్తులకు మంచినీటి కొరత తీరుస్తోంది.ఆ బోరుకు విద్యుత్ మోటారు బిగించే పనిలో నిమగ్నమై వైర్లు ఏర్పాటు చేస్తున్న గుంటక మణికంఠకు వైర్లలో విద్యుత్ ప్రసారమై మృత్యువాత పడ్డాడు.మృతునికి భార్య రోజా, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ధనలక్ష్మీ అమ్మవారి కళ్యాణం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా సోమవారం ధనలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, శ్రీ విరుపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతీ మహాస్వామి నిర్వహణలో వేదపండితల ఆధ్వర్యంలో ధనలక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. విద్యారణ్య భారతీ మహాస్వామి భక్తులకు ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

# దేశ సమగ్రతలో సైనికుల కృషి ఎనలేనిది





రెంటచింతల మేజర్ న్యూస్ : దేశ సమగ్రతను, దేశ జౌన త్యాన్ని చాటి చెప్పేందుకు సైనికులు ఎంతగానో పాటుప డుతున్నారని వారి కృషి ఎన లేనిదని రాష్ట్ర త్రివిధ దళాల మాజీ సైనికుల కమిటీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసవరప్రసాద్ అన్నారు. మండలంలోని పశర్లపాడు గ్రామానికి చెందిన వాయుదళ మాజీ సైనికుడు పమ్మి అంజిరెడ్డి (46) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆయన పశర్లపాడులోని అంజిరెడ్డి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుని భార్య,పిల్లలను పరామర్శించి సంతాపం వ్యక్త పరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికులు చేస్తున్న త్యాగాలు, సేవలు అమూల్యమైనవని,భారతదేశం కర్మభూమి అని,దేశభక్తి ప్రతి పౌరుడిలో ఇమిడి ఉన్నదని అటువంటి వారిలో ఒకరైన అంజిరెడ్డి దేశ రక్షణలో 20 సంవత్స రాలుగా వాయుదళ సైనికుడిగా ఎనలేని సేవలు అందించారన్నారు.దేశం పట్ల అంకితభావం,దేశభక్తి గల ధైర్యశాలి అంజిరెడ్డి మృతి బాధాకరమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా,సూర్యలంక ఎయిర్ ఫోర్స్ సిబ్బంది మృతదేహంపై జాతీయ పతాకం కప్పి కవాతు ప్రదర్శన, గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. సహచరుని మృతి పట్ల సంతాపం వ్యక్తపరిచిన వారిలో వెన్న వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర సైనిక్ బోర్డు ముఖ్య సంచాలకులు బ్రిగేడియర్ వెంకటరెడ్డి,పల్నాడు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యదర్శి సత్యనారాయణరెడ్డి,గుణశీల,మాజీ సైనికులు వెంకటరామిరెడ్డి, ఖాదర్ మస్తాన్ తదితరులున్నారు.

## పోలింగ్ అధికారులు బాధ్యతతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, సక్రమంగా నిర్వహించడంలో పోలింగ్ అధికారులు ఇతర పోలింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకంగా ఉంటుందని, వీరికి ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరమని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని వి సీ సమావేశ మందిరంలో మ్యాన్ పవర్ సెల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఏం వేణుగోపాల్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లలో విధులు నిర్వహించే పోలింగ్ అధికారులు ఇతర పోలింగ్ సిబ్బంది కి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా పోలింగ్ బూత్ అధికారులను మరియు ఇతర పోలింగ్ సిబ్బంది కి సంబంధించి రాండమైజేషన్ చే పట్ట వలసి ఉందన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, మ్యాన్ పవర్ సెల్ నోడల్ అధికారిని మరియు డీఈవో శ్రీమతి శైలజ, డి ఐ ఓ బిమల్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హింసా రాజకీయాల్లో జగన్ రెడ్డిని మించిపోయిన వైసీపీ మూకలు

పెద్దకూరపాడు మేజర్ న్యూస్: ఓటమి భయంతో వైసీపీ మూకలు హింసా రాజకీయాలు చేస్తూ పేట్రేగిపోతున్నారనీ, అధికారమదంతో టీడీపీ కార్యకర్తపై దాడులు తెగబడుతున్నారని ఆంధ్రప్ర దేశ్ తెదేపా అధ్యక్షుడు అచ్చం నాయుడు ధ్వజ మెత్తారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజక వర్గ పరిధిలోని ధరణికోటలో వైసీపీ కార్యాలయం తగలబడిన ఘటనలో టీడీపీ కార్యకర్తలు కంచేటి సాయి, దండ నాగేంద్ర జానీలపై అక్రమ కేసులు బనాయించి కంచేటి సాయిని అన్యాయంగా అరెస్ట్ చేయటం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతలే కార్యాల యాన్ని తగలబెట్టి ఆ నెపాన్ని తెలుగుదేశంపై మోపడం వైకాపా కచ్చే సాధింపు చర్యలకు పరా కాష్ట అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారడంలో వైసీపీ నేతలు ...జగన్ రెడ్డిని మించిపోయారనడానికి ఈ ఘటనే నిదర్శనం



అన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్ రావు నుంచి కంచేటి సాయికి ప్రాణహాని ఉందని ,గతంలో ఎమ్మెల్యే అనుచరుడిగా పనిచేసిన సాయి వైసీపీ ఆగడాలు, వేధింపులు తట్టుకోలేక టీడీపీ కండువా కప్పుకున్నాడని, అప్పటినుంచి ఎమ్మెల్యే నంబూరు శంకర్ రావు సాయిపై కక్ష కట్టారని తెలిపారు. సాయి ఇంటిపైన ఎమ్మెల్యే కుమారుడు కల్యాణ్ దాడి కూడా చేశాడని అయినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం? అని జగన్ రెడ్డిని ఓటమి భయం వెంటాడుతోందని, ప్రజాగళం సభకు వచ్చాడన్న కారణంగా గిద్దలూరుకు చెందిన మునయ్యను వైసీపీ రౌడీలు నరికి చంపారని. ఆళ్లగడ్డలో ఇమాన్ అనే యువకుడిని బలితీసుకున్నారని, మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారు తగలబెట్టారని, ఇలా ప్రజాస్వామ్యాన్ని పాతరేసి హింసా రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని, తెదేపాశ్రేణులు వైకాపా పాలనకి చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. పోలీసులు ఇప్పటికైనా బాధితులకు అండగా నిలబడాలని, అకారణంగా టీడీపీ క్యాడర్ పై దాడులు చేస్తున్న వైసీపీ రౌడీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మీరు మెచ్చే ఎంపీ గా ఉంటా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : లామ్ గ్రామ బహిరంగ సభలో డా. పెమ్మసాని. 'ప్రజలు మెచ్చే ఎంపీ గా ఉంటాను. ప్రతీ ఒక్కరూ మా పెమ్మసాని అని కాలర్ ఎగరేసుకునేలా పని చేసి చూపిస్తాను. జగన్ పై నమ్మకం లేని వైసిపి కార్యకర్తలు అందరూ టిడిపిలో చేరుతున్నారు. ఏరోజైనా కార్యకర్తను కూర్చోబెట్టి సమస్య ఏంటని అడిగారా జగన్?' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలి పారు. తాడికొండ మండలం లోని లాం గ్రామంలో సోమవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్: నేడు టిడిపిలో చేరిన కార్యకర్తల్లో షేక్ మీరా, బషీర్, షాజహాన్ తదితరులున్నారు. వైసీపీ పై విరక్తి చెంది ఆ కార్యకర్తలంతా టీడీపీలో చేరారు. పార్టీ మారాలన్న ఆలోచన వచ్చిందే మొదలు ఆ కార్య కర్తలపై వైసీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సద్దాం హుస్సేన్ కూడా ఇలాగే టైం బాగున్నపుడు విర్రవీగాడు, చివరకు ప్రజలే బుద్ధి చెప్పారు. జగన్ కూడా అలాంటి వారే. అలాంటి జగన్ బెదిరింపులకు భయపడే వాళ్ళు ఈ గుంటూరులో ఎవ్వరూ లేరు. గడిచిన ఐదేళ్లలో కార్యకర్తలను ఒక్కసారైనా పిలిపించుకొని జగన్ మాట్లాడారా? వాళ్ళ సమస్యలను అడిగి తెలుసు కున్నారా? వేధింపులు. ఈ ప్రభుత్వం సోషల్ మీడియాను ప్రయోగించి ఎందరినో వేధించింది. భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టారు. ఆ కుటుం బాలు ఆర్థికంగా నలిగిపోతుం టే, ఈ జగన్ కుటుంబ కుమ్ములా టలు పెట్టి సరదా చూస్తు న్నావా? నారా చంద్ర బాబు నాయుడు గారు అధి కారంలో ఉండగా, క్యాన్సర్ హాస్పిటల్స్, కన్వెన్షన్ సెంటర్లు, హాస్పిటల్స్, హెచ్ సీ ఎల్ సంస్థ, హోటళ్ళు, వంటి దాదాపు 40కి పైగా వ్యవస్థలను తీసుకురావాలని తలచి స్థలాలు కేటాయించారు. కానీ జగన్ వచ్చాక ఆ వ్యవస్థలను రాకుండా రద్దు చేశారు. అభివృద్ధి అంటే అప్పటికపుడు అయ్యేది కాదు, ఒక మనిషి గొడ్డు చాకిరీ చేసి, మేధస్సును ప్రజలకు అంకితం చేసి, పాటు పడితే మాత్రమే సాధ్యం అవుతుంది. టిడిపి హయాంలో 24 వేల కి.మీ పొడవునా రహదారులు నిర్మించాం. లాం గ్రామంలో కచ్చితం గా నీటి సమస్య తీరుస్తాం, ఇల్లు కట్టించి ఇవ్వడానికి కృషి చేస్తాం. బీజేపీ తో పొత్తు ఉంటే ముస్లింలకు అన్యాయం జరుగు తుందని వైసీపీ పిచ్చి ప్రచారాలు చేసుకుంటోంది. మా ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం చేయాలంటే ఈ పెమ్మసానిని, శ్రావణ్ కుమార్ ను దాటుకుని వెళ్లాలి. జాతీయ స్థాయిలో ఖ్యాతి ఉన్న బాబుగారు రాష్ట్ర, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఒక అడుగు వెనక్కు తగ్గి పొత్తులకు వెళ్లారు. అబద్ధాలు చెప్పకు ఒడా, నీతి నిజాయితీతో పేదల జీవితాలు బాగు పడేలా ప్రవర్తిస్తాను. మీ ప్రేమను మరింత పొం దేలా మళ్లీ వస్తాను.' అని పెమ్మసాని మాట్లా డారు. తెనాలి శ్రావణ్ కుమార్: లాం గ్రామంలో పేద వర్గాలు ఎక్కువగా ఉన్నాయి. సూపర్ సిక్స్ లో భాగంగా చంద్రబాబునాయుడు భరోసా ఇస్తున్నా రు. పార్లమెంట్ సభ్యుడిగా పెమ్మసాని ఎన్నికయ్యా క లాం గ్రామ ప్రజల తాగు నీటి సమస్య పరిష్కరిస్తారని భావిస్తున్నాను. బీసీ డిక్లరేషన్ ద్వారా యువతకు చక్కటి అవకాశాలు కల్పిస్తున్నాం. దేశ చరిత్రలో మొట్టమొదటి సారి మౌజం లకు జీతాలు టీడీపీనే ఏర్పాటు చేసింది. రంజాన్ పండుగ వేస్తే మసీదుల మరమ్మతుల కోసం టీడీపీనే నిధులు ఇచ్చింది. దుల్హన్ పథకాన్ని అమలు చేయడానికి ఎన్నో పెట్టిన జగన్ ప్రభుత్వం అడ్డంకులు పెట్టిం ది. మైనారిటీల మీద వేధింపులు ఈ ప్రభుత్వానికి నిత్య కృత్యం అయిపోయింది. తన 40ఏళ్ల అను భవాన్ని దృష్టిలో పెట్టుకొని జగన్ గెలిస్తే పోలవరం, రాజధాని ఆగిపోతుంది అని బతిమాలి చెప్పినా, ఆనాడు చాలామంది వినలేదు. అమరా వతిని వది లేసి, విశాఖపట్టణంను ఈ జగన్ రాజధాని చేస్తానంటే ఊరుకోవాలా? బీజేపీతో కలిసి పోటీ చేయాల్సి వస్తున్నప్పుడు ప్రజా భవిష్య త్తును దృష్టిలో పెట్టుకుని బాబు గారు ఈ నిర్ణ యానికి వచ్చారు.'అని శ్రావణ్ కుమార్ తెలిపారు. కార్య క్రమం అనంతరంకార్యక్రమం అనంతరం ప్రచార ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ పెమ్మసాని లాం గ్రామంలోని పలు ప్రాంతాలలో వ్యక్తులను, వర్గాల ను కలుసుకొని ఆప్యాయంగా పలకరిం చారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని మరీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా అం దరికీ వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన నియోజకవర్గ నాయకులు విజయశేఖర్, శ్రీమతి రిజ్వాన పాల్గొన్నారు.

# భూ హక్కుల చట్టాన్ని ఎదుర్కోవాలి

చల్లపల్లి, మేజర్ న్యూస్ : దున్నే వానికే భూమి నినాదంతో జరిగిన ఉద్యమ స్ఫూర్తితోనే ఆంధ్రప్ర దేశ్ భూ హక్కుల చట్టాన్ని ఎదుర్కోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ పిలుపునిచ్చారు. పేద మధ్యతరగతి రైతుల భూము లను, ఆస్థులను, సాగు హక్కులను కాలరాసే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2023ను రద్దు చేయాలని కోరుతూ రైతుకూలీ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో చల్లపల్లి ఏటీఎం సెంటరులో సోమవారం సాయంత్రం బహిరంగ సభ జరిగింది. రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జె. జగన్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య ఉపన్యాసకులుగా పాల్గొన్న ఝాన్సీ మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ వ్యవసాయాన్ని స్వదేశీ దోపిడీ వర్గాలకు, కార్పోరేట్లకు అప్పగించ టానికి ప్రపంచ బ్యాంకు ఆదేశాలను అమలుచేయ టంలో దూకుడుగా వెళుతోందన్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాల అమలులో భాగంగానే





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత శాశ్వత భూ హక్కుల చట్టం 2023ని చేయించారన్నారు. ఈ చట్టం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే రైతులకే కాక సామాన్య ప్రజలకు కూడా తమ ఆస్థులకు భద్రత ఉండదన్నారు. ఇప్పటివరకూ భూమి హక్కుల వివాదాలు ఏర్పడినప్పుడు రెవెన్యూ రికార్డుల ఆధారంతో కోర్టుకి వెళ్లి వాటిపై హక్కులను సాధించుకునేవారనీ, ఈ చట్టం ద్వారా ల్యాండ్ టైటిల్ అధికారి ఇచ్చినటువంటి ధృవీకరణ పత్రాలే శాశ్వత పట్టాలుగా ఉండబోతున్నాయన్నారు. టిఆర్వో రాజకీయ నేతల చెప్పుచేతుల్లో ఉండే పరిస్థితుల్లో ప్రజల ఆస్థులకు భద్రత ఉండదనీ, బహుళ జాతి కంపెనీలకు, వారి వ్యాపారానికీ, కాంట్రాక్ట్, కార్పోరేట్ వ్యవసాయానికి అనుకూలం గా రైతాంగ భూములను కట్టబెట్టడం కోసం అమ్మకాలు.. కొనుగోళ్లు సులు వుగా ఉండటం కోసమే చట్టాన్ని తీసు కువచ్చారని ఆరోపించారు. జమిందారీ వ్యతిరేఖ పోరాటం ఉవ్వెత్తున సాగిన చల్లపల్లి గడ్డపై రైతాంగం దున్నే వానికి భూమి హక్కు నినాదంతో భూ హక్కు చట్టం రద్దుకు ఉద్యమించాలన్నారు. జనసాహితి రాష్ట్ర అధ్యక్షుడు దివి కుమార్, రైతుకూలీ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి యు.వీరబాబు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, సభాధ్యక్షులు జె. జగన్లు ప్రసంగించారు. భూ చట్టం పూర్తిస్థాయిలో అమలైతే జరిగే అనర్థాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు